ప్రజాశక్తి

శనివారం 4 అక్టోబర్ 2025 | 8 పేజీలు



ప్రకాశం



బాపట్ల

కేంద్ర ప్రభుత్వ పథకాలను

పకడ్బందీగా అమలు చేయాలి

- ఎంపీ ల్యాడ్స్ నిధులపై ప్రత్యేక శ్రద్ధ
- జిల్లా అభివృద్ధి, సమన్వయ పర్యవేక్షణ కమిటీ సమావేశంలో ఎంపీ మాగుంట



మాట్లాడుతున్న ఎంపీ మాగుంట

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

కేంద్ర ప్రభుత్వ పథకాలను క్షేత్ర స్థాయిలో పకడ్బందీగా అమలు చేసేలా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఆదేశించారు. కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ సమావేశం(దిశ) శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ ప్రాయోజిత కార్యక్రమాల అమలుపై ఒంగోలు ఎంపి కలెక్టర్ పి.రాజాబాబుతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. సమావేశంలో ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, ఒంగోలు, కనిగిరి, గిద్దలూరు, మార్కాపురం శాసన సభ్యులు దామచర్ల జనార్ధన రావు, డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ముత్తుముల అశోక్ రెడ్డి, కందుల నారాయణ రెడ్డి, దర్శి నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, ఎంపిపిలు, జడ్పిటిసిలు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో జిల్లాలో అమలు జరుగుతున్న జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, వ్యవసాయ శాఖ, పిఎం గ్రామీణ సడక్ యోజన, పిఎం ఆవాస్ యోజనలో పేదలకు గృహాల మంజూరు, జల జీవన్ మిషన్ కార్యక్రమం అమలు, అమృత్ 1, 2 పథకాల ద్వారా ప్రజలకు తాగునీటి పథకాలు అమలు, పంచాయతీరాజ్, జాతీయ రహదారులు, పిఎం సూర్య ఘర్ పథకం అమలు వంటి లక్ష్యాల పురోగతి పై శాఖల వారీగా చర్చ జరిపి గత సమావేశంలో చర్చించిన అంశాలపై అధికారులు తీసుకున్న చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ చైర్మన్, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిధులతో జిల్లాలో చేపడుతున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రతి మూడు నెలలకొకసారి సమీక్షిస్తున్నామన్నారు. ప్రతి ప్రభుత్వ శాఖలో కేంద్ర ప్రభుత్వ నిధుల ద్వారా చేపడుతున్న దాదాపు 42 రకాల అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు, వాటికి చేసిన ఖర్చు వివరాలను సమీక్షిస్తామన్నారు. సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన ప్రతి నిరుపేదకు అధికారులు అందించడమే ఈ సమావేశం ప్రధాన ఉద్దేశమన్నారు. వివిధ పథకాలలో చేపట్టిన కార్యక్రమాలకు సంబంధించి నిర్దేశించిన లక్ష్యాలు సాధించడానికి, అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. సమావేశాల్లో ప్రజాప్రతినిధులు ప్రస్తావించిన సమస్యలు, అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ఎంపి ల్యాడ్స్‌లో మంజూరయ్యే పనులను నిర్ణీత ▶ 2లో

బీచ్‌వ్యూ కోసం కాలువను పూడ్చి..

- రియల్ ఎస్టేట్ వ్యాపారుల నిర్వాకం
- బోట్లకు రక్షణ లేదని మత్స్యకారుల ఆందోళన



సముద్రపు ఒడ్డున ఒంపు తిరిగి ఉన్న కాలువ (పాతచిత్రం)

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బీచ్‌వ్యూ కోసం రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఏకంగా పది గ్రామాల మత్స్యకారులకు ఎంతగానో ఉపయోగపడే ఈపురుపాలెం స్ట్రయిట్ కట్ కాలువను పూడ్చడానికి పూనుకున్నారు. బండరాళ్లను తెచ్చి ఒంపు కాలువను పూడ్చివేశారు. దీంతో తమ బోట్లను సురక్షితంగా నిలుపుకునే వీలు లేక మత్స్యకారులు ఆందోళన చెందుతున్నారు.

బాపట్ల జిల్లా చీరాల-బాపట్ల సరిహద్దులోని సముద్ర తీర ప్రాంతంలోని 10 గ్రామాల మత్స్యకారులు తమ బోట్ల రాకపోకలకు ఈపురుపాలెం స్ట్రయిట్ కట్ కాలువను దశాబ్దాలుగా వినియోగిస్తున్నారు. ఎగువ నుంచి వచ్చే వరదనీరు సముద్రంలోకి వెళ్ళేందుకు ఏర్పాటు చేసిన ఈ కాలువ కాలక్రమేణా సహజసిద్ధంగా సముద్రపు ఒడ్డున ఏటవాలుగా వంపును తీసుకుంది. ఇలా కాలువ ఒంపు తిరగడం ద్వారా తుపానుల సమయంలో అలల తాకిడి లేకుండా తమ బోట్లు కాలువలోకి తీసుకెళ్లి మత్స్యకారులు అక్కడ సురక్షితంగా బోట్లను ఉంచుకోగలుగుతున్నారు. అయితే ఈ ఒంపు కాలువ ప్రస్తుతం రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అడ్డువచ్చింది. సముద్రం ఒడ్డున ఉన్న ఈ కాలువ పూడ్చితేనే అక్కడ నిర్మిస్తున్న రిసార్టులకు బీచ్‌వ్యూ వస్తుంది. బీచ్‌వ్యూ ఉన్న భూములకు మంచి ధర వస్తుంది. రియల్ ఎస్టేట్‌దారుల పంట పండుతుంది. గడచిన మూడేళ్ళుగా రకరకాల మాటలతో మత్స్యకారులను మోసం చేసిన ఇసుక అమ్మకందారులు, రియల్ ఎస్టేట్‌దారులు సముద్రపు ఒడ్డున ఉన్న ఇసుక దిబ్బలను వందల ట్రక్కుల్లో తరలించారు. పెద్దపెద్ద బండరాళ్ళను తెచ్చి కాలువ ఒంపును పూడ్చి వేశారు. దీంతో మత్స్యకారులు తమ బోట్లను కాలువలోకి తీసుకెళ్ళి సురక్షితంగా ఉంచుకునే వీలులేకపోయింది. కాలువకు రెండువైపులా వేసిన బండరాళ్ళకు బోట్లు కొట్టుకుని దెబ్బతింటున్నాయి. చాలా కాలంగా ఇబ్బందులు పడుతున్న మత్స్యకారులు కాలువ ఒంపును పునరుద్ధరించాలని, అక్కడ ఉన్న బండరాళ్లను తొలగించాలని కోరుతూ ఉద్యమం చేపట్టారు.

స్ట్రయిట్ కట్ కాలువ, సముద్రం కలిసే ప్రాంత సమీపంలో భూములు కలిగి ఉన్న బుర్ల వెంకట్రావ్ తన రిసార్టు విస్తరణలో భాగంగా సహజసిద్ధంగా ఏర్పడిన సముద్రముఖ ద్వారం (సీ మౌత్) వద్ద ఉన్న కాలువ వంపును పూడ్చి వేసి నేరుగా సముద్రంలోకి స్టయిట్‌కట్‌ను ▶ 3లో

జిఎస్‌టి తగ్గింపుతో ప్రజలకు మేలు

- తగ్గింపు ఫలాలు వినియోగదారులకు అందాలి
- ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి
- ఒంగోలులో ట్రాక్టర్లతో అవగాహనా ర్యాలీ ▶ 8లో



ర్యాలీ ప్రారంభిస్తున్న ఎంపి మాగుంట, ఎమ్మెల్యే దామచర్ల

కేంద్ర ప్రభుత్వ పథకాలను పకడ్బందీగా అమలు చేయాలి

కారుమంచి కాలువ పరిశీలన

ప్రజాశక్తి-చీమకుర్తి

కారుమంచి కాలువ నిర్మాణ పనులకు బ్రేకులు పడిన నేపథ్యంలో శుక్రవారం నల్లూరి ఫౌండేషన్ అధినేత నల్లూరి వెంకట శేషయ్య ఆధ్వర్యంలో సాగర్ అధికారులు పరిశీలించారు. గట్టు మధుకాన్ గ్రానైట్ గనిలోకి జారి పోయి కాలువ దెబ్బతిన్న సంగతి పాఠకులకు తెలిసిందే. గత రెండేళ్లుగా నల్లూరి వెంకట శేషయ్య ఆధ్వర్యంలో కారుమంచి కాలువ మరమ్మత్తు పనులు, నూతన షట్టర్ల ఏర్పాటు, జంగిల్ క్లియరెన్స్, స్కిల్ టు తొలగింపు లాంటి పనులతో కొంతమేర నీటిపారుదల జరిగింది. సాగర్ ఈఈ దివాకర్, డిఈ గిరిబాబు కారు మంచి కాలువను పరిశీలించారు. ప్రస్తుతం ఉన్న కాలువ స్థానంలోనే తిరిగి కాలువ గట్టును పునః నిర్మించాలని ఆలోచనలో అధికారులు వచ్చినట్లు తెలిసింది. అధికారులు ఇచ్చే రిపోర్టును బట్టి తిరిగి కాలువ పునర్నిర్మాణం చేపట్టే అవకాశం ఉంది. కార్యక్రమంలో చీమకుర్తి వాటర్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ పాలడుగు వెంకటనారాయణ పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

గడువు లోపు పూర్తి చేసేలా అధికారులు దృష్టి పెట్టాలన్నారు. కేంద్ర ప్రభుత్వం కోటి గృహాలకు సోలార్ విద్యుత్ కనెక్షన్లు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా నిర్దేశించగా, రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ విషయమై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు. జిల్లాలో పిఎం సూర్య ఘర్ పథకం పటిష్టంగా అమలు జరిగేలా విద్యుత్ శాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎంపి ఆదేశించారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు

దిశ సమావేశంలో ప్రజాప్రతినిధులు ఏఏ సమస్యలను, అంశాలను ప్రస్తావించారో, ఆయా సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో అమలు జరుగుతున్న కార్యక్రమాలను ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్ళి అవసరమైతే వారిని భాగస్వాములను చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ, వివిధ కారణాలతో కొందరి పెన్షన్ తీసివేశారని, వాటిపై సమగ్ర విచారణ చేసి అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. పొజిషన్ సర్టిఫికెట్స్ రాకపోవడంతో చాలా మంది పేదలు గృహ నిర్మాణ పథకాలను సద్వినియోగం చేసుకోలేకపోతున్నారని ఒంగో లు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు కోరారు. కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి మాట్లాడుతూ కనిగిరి నియోజక వర్గంలో ప్రతిపాదించిన తాగునీటి పథకాలకు సంబంధించిన కొత్త పైప్‌లైన్ నిర్మాణాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గిద్దలూరు శాసన సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి మాట్లాడుతూ గిద్దలూరు నుండి నంద్యాలకు వెళ్లే దారిలో సుమారు రెండు, మూడు కిలో మీటర్ల మేర రోడ్డు దెబ్బతిందని, రోడ్డు మరమ్మతులపై అధికారులు దృష్టి సారించాలన్నారు. మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణ రెడ్డి మాట్లాడుతూ తాగునీటి సరఫరా పనుల్లో భాగంగా పైపు లైన్లు వేయటానికి రోడ్లను తవ్వారని, ప్రస్తుతం తాగునీటి సరఫరా జరగడం లేదన్నారు. ఈ సందర్భంగా పలువురు ఎంపిపి లు, జడ్పీటిసిఇలు, పలు సమస్యలను కమిటీ సమావేశంలో ప్రస్తావించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి బి.చిన ఓబులేసు, జిల్లా పరిషత్ సిఈఒ బి.చిరంజీవి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

దావా సమను

ఒంగోలు 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

OS No : 1389/2022

కొమ్మాలపాటి లక్ష్మీ ప్రియాంక రిప్రజెంటెడ్ బై GPA ఏజెంటు కాసు వరలక్ష్మి ... వాది

వర్సెస్

పోలంరెడ్డి వెంకటరత్నం వగైరా .... ప్రతివాదులు

To

D3) పోలంరెడ్డి మాలకొండ రెడ్డి,
తండ్రి లక్ష్మిరెడ్డి, డోర్ నెంబర్37-213-15/16,
రిక్షాలబజారు, విజయకృష్ణ అపార్ట్ మెంట్ ఎదురు,
ఒంగోలు .

వాది మీ వగైరాలపై దావా షెడ్యూల్ ఆస్తికి అడ్డు ఆటంకములు కలుగచేయకుండా పర్మినెంట్ ఇంజక్షన్ ఉత్తర్వుల కొరకు దావా చేయగా మీ నోటీసు నిమిత్తం తేదీ08-10-2025కి వాయిదా వేసినారు కనుక వాయిదా రోజున ఉదయం 10:30కి మీరు స్వయంగా గాని లేదా అడ్వకేట్ గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలసినది లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// కోర్టు వారి అనుమతితో //

ఇట్లు
M.అజయ్ బాబు,
G. రామమూర్తి,
Y. మౌనిక,
వాదుల తరపు న్యాయవాదులు,ఒంగోలు

CPC ఆర్డర్ 39 రూల్ 1 నోటీసు

ఒంగోలు 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

IA No : 739/2022
IN
OS No : 1389/2023

కొమ్మాలపాటి లక్ష్మీ ప్రియాంక రిప్రజెంటెడ్ బై GPA ఏజెంటు కాసు వరలక్ష్మి ... పిటిషనరు(వాది)

వర్సెస్

పోలంరెడ్డి వెంకటరత్నం వగైరా
....రెస్పాండెంట్స్ (ప్రతివాదులు)

To

R3) పోలంరెడ్డి మాలకొండ రెడ్డి,
తండ్రి లక్ష్మిరెడ్డి, డోర్ నెంబర్ : 37-213-15/16,
రిక్షాలబజారు, విజయకృష్ణ అపార్ట్ మెంట్ ఎదురు,
ఒంగోలు .

పిటిషనరు మీ వగైరాలపై దావా షెడ్యూల్ ఆస్తికి ఎలాంటి అడ్డు ఆటంకములు కలుగచేయకుండా పర్మినెంట్ ఇంజక్షన్ ఉత్తర్వుల కొరకు దావా చేసి దావా తీర్మానం అయ్యేవరకు టెంపరరీ ఇంజక్షన్ ఉత్తర్వులు కోరుచూ యీ పిటిషన్ దాఖలు చేయగా మీ నోటీసు నిమిత్తం తేదీ : 08-10-2025కి వాయిదా వేసినారు కనుక వాయిదా రోజున ఉదయం 10:30 కి మీరు స్వయంగా గాని లేదా అడ్వకేట్ గారి ద్వారా గాని పైకోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలసినది లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియజేయడమైనది

// కోర్టు వారి అనుమతితో //

ఇట్లు
M.అజయ్ బాబు,
G. రామమూర్తి,
Y. మౌనిక,
పిటిషనర్ల తరపున్యాయవాదులు
ఒంగోలు

మహారాజ శ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No: 164/2022

Between:-
బొడ్డు జ్ఞాపిక (మైనర్)- రిప్రజెంటెడ్ బై మదర్ నెక్స్ట్ ఫ్రెండ్ గార్డియన్ - బొడ్డు వసంత కుమారి.... వాది

Vs

బొడ్డు యలమంద వగైరాలు ..... ప్రతివాదులు

To

1.బొడ్డు యలమంద S/o చిన గంగారావు
ఎలియాస్ గంగారావు (1వ ప్రతివాది)
2. బొడ్డు నాగార్జున S/o చిన గంగారావు
ఎలియాస్ గంగారావు (2వ ప్రతివాది)
1,2 ప్రతివాదులు R/o కోలలపూడి గ్రామం,
P.Oమార్టూరు మండలం, బాపట్ల జిల్లా,
అద్దంకి (D.M.C)

పై నంబరు దావాను వాది దావా పరిహారముల నిమిత్తం దాఖలు చేసియున్నారు. సదరు దావాలో 1,2 ప్రతివాదు లు అయిన మీరు ఇందును గూర్చి మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినప్పటికీ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పత్రిక ప్రకటన ద్వారా మీకు దావా సమన్లు జారీ చేయవలసినదిగా శ్రీకోర్టువారు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. ఇందునిమిత్తమై మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల 06-10-2025వ తేది ఉదయం 10.30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

అద్దంకి **ఇట్లు**
తేది:01-10-2025 **పంచాగ్నుల రమేష్**
వాది తరుపు అడ్వకేట్
అద్దంకి, బాపట్ల జిల్లా.
సెల్ నెం : 9948788290

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O. S. No:129/2021

Between :
కంచుగంటి సీతారామమ్మ మరియెకరు .....వాదులు

Vs

కొండమూడి మల్లికార్జున వగైరాలు ...... ప్రతివాదులు

To

1. కొండమూడి రాఘవయ్య S/o లేటు మల్లికార్జున R/o కె.రాజుపాలెం గ్రామం, పోస్టు బల్లికురవ మండలం, బాపట్ల జిల్లా, అద్దంకి (D.M.C) (14 వ రెస్పాండెంటు)
2. కొండమూడి కళ్యాణి W/o లేటు కోటి
R/o సబ్ రిజిస్టార్ ఆఫీసు వెనుక, మార్టూరు గ్రామం, పోస్టు, మండలం, బాపట్ల జిల్లా, అద్దంకి (D.M.C) (15వ రెస్పాండెంటు)
3. కొండమూడి అజయ్ S/o లేటు కోటి, సబ్ రిజిస్టర్ ఆఫీస్ వెనుక, మార్టూరు గ్రామం, పోస్టు, మార్టూరు మండలం, అద్దంకి (D.M.C) (16 వ రెస్పాండెంటు)
4.అడవి రోశమ్మ W/o స్వాములు (17వ రెస్పాండెంటు)
5.అడవి లక్ష్మి W/o మాధవ్ (18వ రెస్పాండెంటు)
6.కొలకాని నాగరాజు S/o లేటు పెద్దన్న (19 వ రెస్పాండెంటు)
రెస్పాండెంట్లు 17 to 19 R/o కొప్పెరపాలెం గ్రామం, గ్రామం, పోస్టు, బల్లికురవ మండలం, బాపట్ల జిల్లా అద్దంకి (D.M.C)
7.మురికిపూడి బుచ్చమ్మ W/o రామారావు R/o మురికిపూడి గ్రామం, పోస్టు, చిలకలూరిపేట మండలం, పల్నాడు జిల్లా, చిలకలూరిపేట (D.M.C) (20వ రెస్పాండెంటు) ప్రస్తుత నివాసం కె.రాజుపాలెం గ్రామం, పోస్టు, బల్లికురవ మండలం, బాపట్ల జిల్లా.
8.దడిగ నాగలీల W/o శ్రీను R/o మక్కెనవారి పాలెం, పోస్టు, సంతమాగులూరు మండలం, బాపట్ల జిల్లా, అద్దంకి (D.M.C) (21 వ రెస్పాండెంటు)
9. బొబ్బేపల్లి తిరుపతమ్మ W/o సురేష్ R/o అనంతవరం గ్రామం, పోస్టు, యద్దనపూడి మండలం, బాపట్ల జిల్లా, పర్చూరు (D.M.C) (22 వ రెస్పాండెంటు)
10. చెరుకుపల్లి నాగేశ్వరరావు S/o లేటు శివయ్య R/o కె.రాజుపాలెం గ్రామం, పోస్టు, బల్లికురవ మండలం, బాపట్ల జిల్లా, అద్దంకి (D.M.C) (23 వ రెస్పాండెంటు)

పై నంబరు దావాను వాదులు దావా పరిహారమును పొందు నిమిత్తం దాఖలు చేసియున్నారు. సదరు దావాలో 1వ ప్రతి వాదిగా చూపబడిన కొండమూడి మల్లికార్జున దావా పెండింగులో ఉండగా చనిపోయినందున అతనికి వారసులైన 14 to 16 రెస్పాండెంట్లుగా I.A.No: 1787/2023 నంబరున చనిపోయిన 1వ ప్రతివాదికి ఆర్డర్ 22 రూల్ 4 సి.పి.సి ప్రకారం మిమ్ములను వారసులుగా చేర్చమని దాఖలు కాబడిన పిటిషను లో 14 to 16 రెస్పాండెంట్లుగా చూపబడిన మీకు, అటులనే I.A. No: 1786/2023 నంబరున ఆర్డర్ 22 రూల్ 9 సి.పి.సి ప్రకారం చనిపోయిన 1వ ప్రతివాదికి వారసులను ఈ దావాలో చేర్చుటకు జరిగిన కాలయాపనకు సంబంధించి ఎబెట్ మెంట్ ఆర్డర్ ను సెట్ -ఎ సైడ్ చేయమని కోరుతూ వాదులు దాఖలు చేసిన ఈ పిటిషను లో 14 to 16 రెస్పాండెంట్లుగా చూపబడిన మీరు, అటులనే I.A.No:1785/2023 నంబరున సెక్షన్ 5 లిమిటేషన్ యాక్టివ్ ప్రకారం ఎబెట్ మెంట్ ఆర్డర్ ను సెట్- ఎసైడ్ చేయమని కోరుచూ దాఖలు చేయవలసిన పిటీషన్ గురించి జరిగిన ఆలస్యమును కండోన్ చేయమని కోరుచూ వాదులు దాఖలు చేసిన ఈ నెంబర్ పిటిషను లో 14 to16 రెస్పాండెంట్లుగా చూపబడిన మీరు, అటులనే సదరు దావాలో 6వ ప్రతివాదిగా చూపబడిన కొలకాని సీతారావమ్మ దావా పెండింగులో ఉండగా చనిపోయినందున అందు ఆమెకు వారసులైన 17 to 19 రెస్పాండెంట్లుగా చూపబడిన మిమ్ములను I.A. No: 1790/2023 నంబరన చనిపోయిన 6వ ప్రతివాదికి ఆర్డర్ 22 రూల్ 4 సి.పి.సి ప్రకారం వారసులుగా చేర్చమని దాఖలు కాబడిన పిటిషనులో 17 to 19 రెస్పాండెంట్లుగా చూపబడిన మీకు, అటులనే I.A. No: 1789/2023 నంబరున ఆర్డర్ 22 రూల్ 9 సి.పి.సి ప్రకారం చనిపోయిన 6వ ప్రతివాదికి వారసులను ఈ దావాలో చేర్చుటకు జరిగిన కాలయాపనకు సంబంధించి ఎబెట్ మెంట్ ఆర్డర్‌ను సెట్ -ఎసైడ్ చేయమను కోరుచూ వాదులు దాఖలు చేసిన ఈ పిటిషను లో , 17 to 19 రెస్పాండెంట్లుగా చూపబడిన మీరు, అటులనే I.A.No: 1788/2023 నంబరున సెక్షన్ 5 లిమిటేషన్ యాక్టు ప్రకారం ఎబెట్ మెంట్ ఆర్డర్ ను సెట్-ఎసైడ్ చేయమని కోరుచూ దాఖలు చేయవలసిన పిటీషన్ గురించి జరిగిన ఆలస్యమును కండోన్ చేయమని కోరుచూ వాదులు దాఖలు చేసిన ఈ నంబరు పిటిషను లో 17 to 19 రెస్పాండెంట్లుగా చూపబడిన మీరు, అటులనే సదరుధావాలో 7వ ప్రతివాదిగా చూపబడిన చెరుకుమల్లి శివయ్య దావా పెండింగులో ఉండగా చనిపోయినందున అందు అతనికి వారసులైన 20 to 23 రెస్పాండెంట్లుగా చూపబడిన మిమ్ములను I.A. No:1387/2024 నంబరున చనిపోయిన 7వ ప్రతివాదికి ఆర్డర్ 22 రూల్ 4 సి.పి.సి ప్రకారం వారసులుగా చేర్చమని దాఖలు కాబడిన పిటీషనులో 20 to 23 రెస్పాండెంట్లుగా చూపబడిన మీకు, అటులనే I.A. No:1386/2024 నంబరున ఆర్డర్ 22 రూల్ 9 సి.పి.సి ప్రకారం చనిపోయిన 7వ ప్రతివాదికి వారసులను ఈ దావాలో చేర్చుటకు జరిగిన కాలయాపనకు సంబంధించి ఎబెట్ మెంట్ ఆర్డర్ ను సెట్,- ఎసైడ్ చేయమని కోరుచూ వాదులు దాఖలు చేసిన ఈ పిటిషనులో 20 to 23 రెస్పాండెంట్లుగా చూపబడిన మీరు, అటులనే I.A. No:1385/2024 నంబరున సెక్షన్ 5 లిమిటేషన్ యాక్ట్ ప్రకారం ఎబెట్ మెంట్ ఆర్డర్ ను సెట్- ఎసైడ్ చేయమని కోరుచూ దాఖలు చేయవలసిన పిటీషన్ గురించి జరిగిన ఆలస్యమును కండోన్ చేయమను కోరుచూ వాదులు దాఖలు చేసిన ఈ నెంబర్ పిటిషను లో 20 to 23 రెస్పాండెంట్లుగా చూపబడిన మీరు, ఈ విషయమై మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినప్పటికీ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పత్రిక ప్రకటన ద్వారా మీకు నోటీసులు జారీ చేయవలసినదిగా శ్రీ కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. ఇందు నిమిత్తమై మీకు ఏమైనా అభ్యంతరములో ఉన్న ఎడల 25.11.2025 వ తేది ఉదయం 10.30 ని :లకు వాయిదా వేసి యున్నందున పైకోర్టు వారి ఎదుట స్వయముగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలపవలయును. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

వాయిదా తేది : 25-11-2025

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

అద్దంకి **ఇట్లు**
తేది : 03-10-2025 **పంచాగ్నుల రమేష్**
వాదుల తరపు అడ్వకేట్
అద్దంకి, బాపట్ల జిల్లా.
సెల్ నెం : 99487 88290

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. No:153/2024

గుత్తా శ్రీను ...వాది

వర్సెస్

అనుకు లక్ష్మయ్య ... ప్రతివాది

To,

అనుకు లక్ష్మయ్య, తండ్రి వెంకట సుబ్బయ్య ,
వయసు 50సం, హిందూ, వ్యవసాయం, నివాసం:
గొట్లగట్టు గ్రామం, కొనకనమిట్ల మండలం,
ప్రకాశం జిల్లా.

దావా సమను

పై నెంబర్ దావాలో శ్రీ కోర్టు వారు మీకు ఎన్ని మార్లు నోటీసులు పంపించినను జారీ కానందున తేదీ:17-10-2025దిన మీ నోటీసు కొరకు వాయిదా ఉన్నది. కావున పై నెంబరు దావా యందు మీకు ఎటువంటి ఆక్షేపణలు ఉన్న యడల తే:17-10-2025 దిన ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని లేక లాయర్ గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీపరోక్షమున తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తరువుల మేరకు //

తేది :03-10-2025
వాయిదా తేదీ:17-10-2025 **ఇట్లు**
ఎస్.ఎం.బాషా,
వాది తరుపు అడ్వకేట్,
పొదిలి, ప్రకాశం జిల్లా.
సెల్ : 9949435269.

ఒంగోలు 2వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

EP No : 779/2022
in
OS No : 210/2017

కోవి వెంకట రామాంజనేయులు .... డి.హెచ్.ఆర్

మరియు

కాట్రగడ్డ శివాంజనేయ బాబు ...జె.డి.ఆర్

ప్రకటన

To

JDR

కాట్రగడ్డ శివాంజనేయ బాబు
తండ్రి సుబ్బారావు 1st line, సాంబ శివనగర్,
పద్మా టవర్స్ వెనుక,పాత బైపాస్ రోడ్డు, ఒంగోలు

పై నెంబర్ E.P లో మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ ముట్టనందున కోర్టువారు మీ నోటీసు నిమిత్తం తేది:06-10-2025న వాయిదా వేసియున్నారు తేది:06-10-2025న ఉదయం 10.30 నిమిషాలకి పై కోర్టు వారి ఎదుట స్వయంగా గానీ లేక వకీలు గారి ద్వారా గాని హాజరుపడి మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెయను లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది

ఇట్లు
M.గంగాధరరావు
K. శివ ప్రసాదరావు
DHR తరపున న్యాయవాదులు
ఒంగోలు

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P. No: 60/2023
in
O.S. No:198/2011

గుర్రం ప్రసాదరావు ... డి.హెచ్.ఆర్

వర్సెస్

కొండెబోయిన బాల యోగయ్య ...జె.డి.ఆర్

To,

కొండెబోయిన బాల యోగయ్య తండ్రి పెద్దన్న,
వయసు 72సం, వ్యవసాయం నివాసం: కొత్తపాలెం
గ్రామం, పొదిలి మండలం, ప్రకాశం జిల్లా.

నోటీసు

పై నెంబర్ పిటిషన్‌లో శ్రీకోర్టు వారు మీకు ఎన్ని మార్లు నోటీసులు పంపించినను జారీ కానందున తేదీ :07-10-2025దిన మీ నోటీసు కొరకు వాయిదా ఉన్నది. కావున పైనెంబరు దావా యందు మీకు ఎటువంటి ఆక్షేపణలు ఉన్న యడల తే:07-10-2025దిన ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని లేక లాయర్ గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తరువుల మేరకు //

తేది :03-10-2025
వాయిదా తేదీ:07-10-2025 **ఇట్లు**
ఎస్.ఎం.బాషా,
వాది తరుపు అడ్వకేట్,
పొదిలి, ప్రకాశం జిల్లా.
సెల్ : 9949435269.

బీచ్‌వ్యూ కోసం కాలువను పూడ్చివేసి..

(మొదటి పేజీ తరువాయి)

కలపడం జరిగింది. దీంతో బోట్ల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తాయి. ప్రస్తుతం వివాదస్పదం అయిన బాపట్ల మండలం అడవి రెవెన్యూ పంచాయతీలోని సర్వేనెంబర్ 499-1,2 లోని 3.50 ఎకరాల భూమి ప్రభుత్వానికి చెందింది. సదరు భూమిని వెంకట్రావ్ పేరుతో డికెటి పట్టా ఇచ్చారు. ఇక్కడి భూమి ప్రభుత్వ రికార్డుల ప్రకారం సాగుకు పనికి రానిది, గ్రామకంఠంగా ఉందని చెబుతున్నారు. సదరు వెంకట్రావ్ తనదని చెబుతున్న భూమిలో దశాబ్దాలుగా కాలువ ఉంది. దాన్ని మత్స్యకారులు వినియోగిస్తున్నారు. దశాబ్దాలుగా కాలువగా ఉన్న భూమిని అధికారులు రియల్ ఎస్టేట్‌దారునికి ధారాదత్తం చేసినట్లు తెలుస్తుంది.

గతంలో ఎలా అయితే కాలువ ఉందో అలానే పునరిద్ధరించాలని మత్స్యకారులు ఆందోళన చేస్తున్నారు. గత కలెక్టర్ అధికారులు, మత్స్యకారులతో కమిటీ వేశారు. ప్రజాప్రతినిధుల నుంచి ఉన్న ఒత్తిడి మేరకు గత కలెక్టర్‌తో సహ అధికారులంతా రియల్ ఎస్టేట్‌దారుని వైపే మొగ్గుచూపారు. ఈ అంశంలో పెద్ద మొత్తాల్లో నగదు చేతులు మారినట్లు ఆరోపణలు వచ్చాయి. ప్రభుత్వ భూమిని ఎవరికైనా డికెటి పట్టా ఇచ్చినా ప్రజల ప్రయోజనార్థం సదరు భూమిని తిరిగి ప్రభుత్వం తీసుకోవచ్చు. సాగు కోసం ఇచ్చిన భూమిని రియల్ ఎస్టేట్ కోసం వినియోగిస్తున్న కారణంగా ప్రభుత్వం వెనక్కు తీసుకోవచ్చు. మత్స్యకారులు కోరుతున్నట్లు చెయ్యవచ్చు. కాని ఇక్కడ కమిటీలు, విచారణ పేరుతో కాలయాపన చేస్తువచ్చారు. వెంకట్రావ్ మాత్రం కాలువను పూడ్చివెయ్యడమే కాకుండా అక్కడి సముద్రంలోకి రహదారి నిర్మాణం చేపట్టి మొక్కలు నాటడం జరిగింది. గత వారం రోజులుగా తుపాను హెచ్చరికల కారణంగా తమ బోట్లను కాలువలో పెట్టుకోబోయిన మత్స్యకారుల బోట్లు కాలువకు రెండు వైపులా ఉన్న బండరాళ్ళకు కొట్టుకొని దెబ్బ తిన్నాయి. మత్స్యకారులు గాయపడ్డారు. దీంతో మత్స్యకారులు గత బుధవారం కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం చేపట్టారు. ఈ నేపథ్యంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ చీరాల ఆర్‌డివో కార్యాలయంలో మత్స్యకారులు, అధికారులతో బేటీ అయ్యారు. మత్స్యకారులు చెప్పిన విషయాలన్ని కూలంకషంగా విన్నారు. ఈపురుపాలెం స్ట్రైట్ కట్ వద్ద కాల్వ వంపుగా ఉంటేనే మత్స్యకారులకు మేలు జరుగుతుందని మత్స్యకారుల ప్రతినిధులు చెప్పారు. పూర్వం ఉన్నట్లుగానే కాల్వను సరి చేయాలని అభ్యర్ధించారు. ఈపురుపాలెం స్ట్రైట్ కట్ వద్ద ఏర్పడిన సమస్యపై కమిటీలోని సభ్యులైన అధికారులు పది రోజుల్లో నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. మత్స్యకారులు ఆందోళన చెందవద్దని సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని మత్స్యకారులకు భరోసా ఇచ్చారు.

ఎయిడ్స్ నిర్మూలనపై అవగాహన

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలో ఎయిడ్స్ వ్యాధిపై విస్తృత ప్రచారం కల్పించాలని జిల్లా కలెక్టర్ వి. వినోద్ కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ ప్రాంగణంలో ఆరోగ్య ప్రచార రథాన్ని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రజల ందరికీ ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కల్పించాలని ఆయన చెప్పారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్య పరమైన వైద్య పరీక్షలు చేయించుని ఆరోగ్యం గా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

మహారాజశ్రీ
మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ. 397/2022
ఇన్
ఐ.ఎ. 398/2022
ఇన్
ఐ.ఎ. 628/2007
ఇన్
ఓ.ఎస్. 80/2002

పొట్ల నాసరమ్మ...................... పిటీషనర్/వాది
వర్సెస్
1. కాకర్ల నాసరయ్య
2. కాకర్ల పెద్ద వెంకటేశ్వర్లు
(చనిపోయినందున వారసులు)
3. కాకర్ల మూర్తెమ్మ, మరియు ఇద్దరు
...... రెస్పాండెంట్లు

టు,
ఆర్ 1 నుండి ఆర్ 5 వరకు
1. కాకర్ల నాసరయ్య, తండ్రి: చిన్న హనుమయ్య
2. కాకర్ల పెద్ద వెంకటేశ్వర్లు
(చనిపోయినందున వారసులు)
3. కాకర్ల మూర్తెమ్మ,
భర్త: లేట్ కాకర్ల పెద్ద వెంకటేశ్వర్లు
4. కాకర్ల పెద్ద నారాయణ,
తండ్రి: లేట్ కాకర్ల పెద్ద వెంకటేశ్వర్లు
5. కాకర్ల చిన్న నారాయణ,
తండ్రి: లేట్ కాకర్ల పెద్ద వెంకటేశ్వర్లు
పై వారందరు టి.చెర్లోపల్లి గ్రామస్తులు,
త్రిపురాంతకం మండలం, ప్రకాశం జిల్లా.

పైదావాలో పిటీషనర్/వాది, రెస్పాండెంట్లు/ప్రతివాదుల పైన భాగపంపకముల దావా వేసివారిపైన ప్రిలిమినరి డిక్రీపొంది యున్నారు. ఆదరిమిలా పిటీషనర్, ఫైనల్ డిక్రీ పిటీషన్ వేసిదావా ఆస్తులను భాగ పంపిణీలు ప్రిలిమినరీ డిక్రీ ప్రకారం చేయమని కోర్టు వారిని కోరియున్నారు. ఆ దరిమిలా సదరు ఫైనల్ డిక్రీపిటీషన్ డిఫాల్ట్ క్రింద కొట్టివేసినారు. ఆతరువాత సదరు ఫైనల్ డిక్రీ పిటీషన్ రిస్టోర్ చేయమని పిటిషన్ వేసినారు. సదరు రిస్టోర్ పిటీషన్‌లో రెస్పాండెంట్లుకు ఎన్నిపర్యాయములు సదరు ఐ.ఎ. నోటీసులను పంపినను తీసుకొనకుండా కాలాయాపన చేయు చున్నందున ఘనమైన కోర్టు వారు సదరు ఐ.ఎ.నోటీసులను ప్రజాశక్తి డైలీ న్యూస్ పేపరు ప్రకాశం జిల్లా ఎడిషన్‌లో ప్రకటించమని ఉత్తర్వులు ఇచ్చియున్నారు. వాయిదా ఈ నెల 08-10-2025వ తేదీకి వేసినారు. కనుక మీరు సదరు పై ఉత్తర్వుల ప్రకారం పై కోర్టు ముందు ఈ నెల 8-10-2025వ తేదీన ఉదయం 10:30 గంటలకు స్వయముగా లేదా మీ తరపు వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినది. లేనిపక్షంలోమీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //
వాయిదా: 08-10-2025
మార్కాపురం

పయ్యావుల సత్యనారాయణ
పయ్యావుల నవీన్
అడ్వకేట్స్, మార్కాపురం.

దావా సమను
మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జ్ వారి కోర్ట్ లో
O.S. No : 64/2024

Between:-
ఇమ్మిశెట్టి కృష్ణ చైతన్య ....వాది
V/s
సోమేపల్లి దయాకర్ బాబు .... ప్రతివాది

To ,
సోమేపల్లి దయాకర్ బాబు S/o వెంకటేశ్వర్లు , R/o యద్దనపూడి గ్రామం & మండలం.

పై కోర్ట్ నందు వాది ఫ్లైంట్ పరిహారం నిమిత్తం, మీ పై దావా దాఖలు చేయగా, సదరు దావా నందు మీహాజరు నిమిత్తం వాయిదా ది.22-10-2025. కావున మీరు పై కోర్ట్ వారి యెదుట వాయిదా తేది. 22-10-2025న ఉదయం గం.10.30 ని.కు స్వయంగా కానీ వకీలు, ద్వారా కానీ హాజరు అయి మీఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున వ్యవహారం తీర్మానం చేయబడునని, ఇందుమూలంగా తెలియచేయుటమైనది.

వాయిదా తేదీ:-22-10-2025.
పర్చూరు
తేదీ : 27-09-2025
// కోర్ట్ వారి ఉత్తర్వులు మేరకు //

ఇట్లు
పోతిని సురేంద్ర
దగ్గుబాటి రాఘవయ్య చౌదరి
వాదితరపు అడ్వొకెట్స్, పర్చూరు

మహారాజశ్రీ చీరాల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
OS No : 368/ 24

Between :-
మద్దాలి ఇశ్రాయేలు తండ్రి ఎలీషా వయసు సం.లు, తలుపు నెంబర్ 3- 127A, వేటపాలెం (మండలం) (పోస్ట్) బాపట్ల జిల్లా .... వాది
వర్సెస్
ఏకుల వెంకటేశ్వర్లు తండ్రి రాఘవులు, వయసు సం.లు, తలుపు నెంబర్ 3- 133, న్యూ రోశయ్య కాలనీ, పార్వతీపురం రామన్నపేట వేటపాలెం (మండలం)(పోస్ట్) బాపట్ల జిల్లా ...... ప్రతివాది

వేటూరిది (మండం) (ఆకు బాపట్ల - జిల్లా వాది.
అడ్రసు :- ఏకుల వెంకటేశ్వర్లు, తండ్రి రాఘవులు, తలుపు నెంబర్ 3- 133, న్యూ రోశయ్య కాలనీ , పార్వతీపురం వేటపాలెం (మండలం)(పోస్టు) బాపట్ల జిల్లా.

ఈ నెంబరు దావాలోని వాది ప్లైయింట్ పరిహారం రాబట్టకొను నిమిత్తం దాఖలు చేసి సందువ సదరు దావాలో నీఆక్షేపణలు తెలుపు కొనుటకు ది 09-10-2025వ తేదికి వాయిదా వేయడమైనది. ఆరోజు ఉదయం 10.30 గంటలకు పైకోర్టు వారి ఎదుట మీరు స్వయముగా లేదా అడ్వకేట్ ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది లేని ఎడల అమీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

వాయిదా : 09-10-2025
చీరాల

ఇట్లు
కొణికి శేషగిరిరావు
వాది తరుపు అడ్వకేట్ , చీరాల
సెల్ : 9440707914

జనరల్ నోటీసు
మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
S.O.P. No. 8/2025

1. చక్కా వెంకటశివ నాగప్రసాద్
2. యక్కలి లక్ష్మీకుమారి
3. బొలిశెట్టి వాణి శైలజ.................. పిటీషనర్లు
వర్సెస్
నిల్ .... రెస్పాండెంట్లు

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా, పైనెంబరు ఎస్.ఓ.పి. లో పిటీషనర్లు తల్లి అయిన చక్కా ఆదిలక్ష్మమ్మ ఈ క్రింది ఎస్.ఓ.పి. షెడ్యూలు దాఖలా షేర్ సర్టిఫికెట్లను కొనుగోలు చేసియున్నది. తదుపరి ఆమె Intestateగా 10-04-1999వ తేదీన మరణించియున్నది. ఆమె భర్త వెంకట సుబ్బారావు కూడా Intestateగా 18-01-2011వ తేదీన మరణించియున్నాడు. కనుక సదరు ఎస్.ఓ.పి. షెడ్యూలు షేర్స్‌ను పిటీషనర్ల పేర బదిలీ చేసుకొను నిమిత్తం Succession Certificate (వారసత్వ సర్టిఫికెట్) మంజూరు చేయమని కోరుతూ పై కోర్టులో, పై నెంబరు ఎస్.ఓ.పి.ని పిటీషనర్లు దాఖలు చేసినందున, ఇందు విషయమై ఎవరికైననూ ఎలాంటి అభ్యంతరములు, ఆక్షేపణలు ఉన్న యెడల 16-10- 2025వ తేదీన ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో స్వయముగా గానీ, అడ్వకేట్ ద్వారా గానీ హాజరై తెలియజేసుకొనవలసినది. లేని యెడల ఎస్.ఓ.పి.ని పరోక్షమందు విచారించబడును.

షెడ్యూలు

One hundred (100) shares bearing Distinct Nos. from 0007264211 to 0007264310 under Share Certificate No. 00012959 under Regd. Folio No. TEA 01216 of "TATA ELXSI (INDIA) LIMITED" (incorporated under the Companies Act, 1956, Registered Office: 123, Richmond Road, Bengaluru-25) were allotted to the deceased share holder late Chakka Adilakshamma on 29-01-1992 and the above company had issued 100 Bonus shares bearing Distinctive Nos. from 32131422 to 32131521 in September 2017, under Certificate No. B246001.

Total 200 shares, each face value of Rs. 10/- along with outstanding dividends were transferred to IEPF Authority (Investor Education and Protection Fund Authority)

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా: 16-10-2025
మార్కాపురం

వి.శ్రీనివాసరావు
పిటీషనర్ల తరపు అడ్వకేట్,
సెల్: 9440510490.

మహారాజశ్రీ
మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ. 397/2022
ఇన్
ఐ.ఎ. 398/2022
ఇన్
ఐ.ఎ. 628/2007
ఇన్
ఓ.ఎస్. 80/2002

పొట్ల నాసరమ్మ...................... పిటీషనర్/వాది
వర్సెస్
1. కాకర్ల నాసరయ్య
2. కాకర్ల పెద్ద వెంకటేశ్వర్లు
(చనిపోయినందున వారసులు)
3. కాకర్ల మూర్తెమ్మ, మరియు ఇద్దరు
...... రెస్పాండెంట్లు

టు,
ఆర్ 1 నుండి ఆర్ 5 వరకు
1. కాకర్ల నాసరయ్య, తండ్రి: చిన్న హనుమయ్య
2. కాకర్ల పెద్ద వెంకటేశ్వర్లు
(చనిపోయినందున వారసులు)
3. కాకర్ల మూర్తెమ్మ,
భర్త: లేట్ కాకర్ల పెద్ద వెంకటేశ్వర్లు
4. కాకర్ల పెద్ద నారాయణ,
తండ్రి: లేట్ కాకర్ల పెద్ద వెంకటేశ్వర్లు
5. కాకర్ల చిన్న నారాయణ,
తండ్రి: లేట్ కాకర్ల పెద్ద వెంకటేశ్వర్లు
పై వారందరు టి.చెర్లోపల్లి గ్రామస్తులు,
త్రిపురాంతకం మండలం, ప్రకాశం జిల్లా.

పైదావాలో పిటీషనర్/వాది, రెస్పాండెంట్లు/ప్రతివాదుల పైన భాగ పంపకముల దావా వేసివారిపైన ప్రిలిమినరి డిక్రీపొందియున్నారు. ఆదరిమిలా పిటీషనర్, ఫైనల్ డిక్రీ పిటీషన్‌వేసి దావా ఆస్తులను భాగ పంపిణీలు ప్రిలిమినరీ డిక్రీ ప్రకారం చేయమని కోర్టు వారిని కోరియున్నారు. ఆదరిమిలా సదరు ఫైనల్ డిక్రీపిటీషన్ డిఫాల్ట్ క్రింద కొట్టి వేసినారు. ఆతరువాత సదరు ఫైనల్ డిక్రీ పిటీషన్ రిస్టోర్ చేయమని పిటిషన్ వేయుచూ, సదరు పిటీషన్ వేయుటలో జరిగిన ఆలస్యమును మన్నించమని సెక్షన్ 5 లిమిటేషన్ యాక్ట్ క్రింద పిటీషన్ వేసియున్నారు. సదరు సెక్షన్ 5 పిటీషనర్ రెస్పాండెంట్లకు ఎన్ని పర్యాయములు సదరు ఐ.ఎ. నోటీసులను పంపినను తీసుకొనకుండా కాలాయాపన చేయుచున్నందున ఘనమైన కోర్టు వారు సదరు ఐ.ఎ. నోటీసులను ప్రజాశక్తి డైలీ న్యూస్ పేపరు ప్రకాశం జిల్లా ఎడిషన్‌లో ప్రకటించమని ఉత్తర్వులు ఇచ్చియున్నారు. వాయిదా ఈ నెల 08-10-2025వ తేదీకి వేసినారు. కనుక మీరు సదరు పై ఉత్తర్వుల ప్రకారం పై కోర్టు ముందు ఈ నెల 8-10-2025వ తేదీన ఉదయం 10:30 గంటలకు స్వయముగా లేదా మీ తరపు వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినది. లేని పక్షంలో మీపరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //
వాయిదా: 08-10-2025
మార్కాపురం

పయ్యావుల సత్యనారాయణ
పయ్యావుల నవీన్
అడ్వకేట్స్, మార్కాపురం.

మహారాజ శ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జ్ వారి కోర్ట్‌లో
O.S. No : 165/2015

Between:-
పోతిని రజని రాణి @ రజని ......వాది
V/s
1.రాయినీడి శ్యామల దేవి @ వగయరా
..... ప్రతివాదులు

To
D6) దగ్గుబాటి వినీల ప్రియదర్శిని.
D/o శ్రీనివాసరావు, ఫ్లాట్ నెంబర్.305, పావని టవర్స్, మాదవ నగర్, మియాపూర్, రంగారెడ్డి జిల్లా, ప్రస్తుతం, గోడముల బజారు, కారంచేడు గ్రామము & మండలం
D8) యార్లగడ్డ సురేష్, S/o నాయుడమ్మ. R/o డోర్ నెం. 9-157- గోడముల బజారు, కారంచేడు గ్రామం, కారంచేడు మండలం. బాపట్ల జిల్లా

పై కోర్ట్ నందు వాది, ప్లైంట్ పరిహారం నిమిత్తం, మీ పై దావా దాఖలు చేయగా, సదరు దావా నందు మీ హాజరు నిమిత్తం వాయిదా ది.15.10.2025 కావున మీరు పై కోర్ట్‌వారియెదుట వాయిదా తేదీ.15-10-2025న ఉదయం గం. 10.30 ని.కు స్వయంగా కానీ వకీలు ద్వారా కానీ హాజరు అయా మీ ఆక్షేపణలు తెలుపు కొనవలెను. లేని యెడల మీ పరోక్షమునవ్యవహారం తీర్మానం చేయబడునని, ఇందు మూలంగా తెలియ చేయుట మైనది,

వాయిదా తేదీ : 15-10-2025
పర్చూరు
తేదీ : 27-09-2025
// కోర్ట్ వారి ఉత్తర్వులు మేరకు //

ఇట్లు
పోతిని సురేంద్ర
దగ్గుబాటి రాఘవయ్య చౌదరి
వాదితరపు అడ్వొకేట్స్, పర్చూరు

మహారాజశ్రీ చీరాల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
E.P.No.31/2023
In
O.S.No. 101/2017

Between:-
యర్లవరపు అక్కయ్య
తండ్రి లేట్ అంకమ్మ అలియాస్ చిన్న అంకమ్మ, వయసు 43 సంవత్సరములు , వ్యవసాయం, నివాసం సర్వోదయ కాలనీ వేటపాలెం గ్రామం & మండలం .... డిక్రీహోల్డర్
-మరియు-
1) కోట మస్తాన్ రెడ్డి, తండ్రి భీమారెడ్డి వయసు 70 సం.లు, నివాసం: పాతచీరాల-గ్రామం చీరాల మండలం.
2) లేళ్ల కోటీ నాగేశ్వరరావు (died)
3) పెండెం హేమలత
(EP not filed against this JDR)
4) లేళ్ళ విజయలక్ష్మి భర్త లేటు కోటి నాగేశ్వరరావు వయసు 55 సం.లు
5) లేళ్ళ శివయ్య తండ్రి లేటు కోటి నాగేశ్వరరావు వయసు 30 సం.లు
6) లేళ్ల రాధిక తండ్రి లేటు కోటి నాగేశ్వరరావు వయసు 28 సం.లు
4 to 6 వారియొక్క నివాసం: జాండ్రపేట-పోస్టు, దేవాంగపురి-పంచాయితీ, చీరాల మండలం.

పైనంబరు E.P.లో, 2వJ.D.R. చనిపోయినందున, ప్రతివాదిగా 3టు5 జె.డి.ఆర్స్‌ని అతని తరపు వారసులుగా మెయిన్ E.P.లో 3 టు 5 J.D.Rs గా చేర్చుట గురించి, J.D.Rs అయిన మీకు గాని లేక ఎవరికైన ఏమైనా ఆక్షేపణలు ఉన్న ఎడల ది.07-10-2025వ ఉదయం. 10-30 ని.లకు మీరు స్వయముగాకాని లేక మీఅడ్వకేట్ ద్వారా కానీ పైతెల్పిన కోర్టులో హాజరై మీఆక్షేపణలు తెల్పుకొనవలెను, లేనిచో, పైనంబరు E.P.ని, మీపరోక్షమందు విచారించి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

చీరాల
తేదీ : 01-10-2025

ఇట్లు
కొణికి శేషగిరిరావు
అడ్వకేట్,
కొత్త బజారు చీరాల
Cell: 9440707914

MARKAPUR MUNICIPALITY

e-procurement tender notice Roc. No. 76-2022-E1, Dt: 03-10-2025
NIT. No. 81/2025-26 to 85/2025-26 (Five Works Only)
General Funds- Rs. 23.10 Lakhs

Further details can be seen at 'e' procurement Market place in www.ap eprocurement.gov.in officer inviting bids Commissioner, Markapur Municipality, Markapur, Andhra Pradesh. Ph: 970411535.

Sd/xxxxxx
Commissioner,
Markapur Municipality.



కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న గాంధీ

కలెక్టర్‌ను కలిసిన గాంధీ

ప్రజాశక్తి - బాపట్ల

రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన ఇనగంటి గాంధీ కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్‌ను మర్యాద పూర్వకంగా శుక్రవారం కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

పారిశుధ్య కార్మికులకు సన్మానం

ప్రజాశక్తి - అద్దంకి

గాంధీ జయంతి సందర్భంగా వాసవి కళ్యాణ మండపం ఎదురుగా ఉన్న గాంధీ విగ్రహని కి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పారిశుధ్య కార్మికులకు నూతన వస్త్రాలు బహుకరించి ఘనంగా సత్కరించారు. సందిరెడ్డి శ్రీనివాసరావు, చప్పిడి వీరయ్య, అంజాద్ భాష, మహమ్మద్ రఫీ, పువ్వాడ రామ కోటేశ్వరరావు, గుంజి హనుమంతరావు, మన్నం త్రిమూర్తులు, యు దేవపాలన, అద్దంకి లేవి ప్రసాద్, రోటరీ ప్రెసిడెంట్ బాచిన శివధర పూర్ణచంద్రరావు, సెక్రటరీ అలహరి హరిప్రసాద్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.



నీట మునిగిన అరటి పంట పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

పంట నష్టపరిహారం అందించాలి

ప్రజాశక్తి - వేమూరు

కృష్ణానది వరదలకు నష్టపోయిన పంటలకు ఈ క్రాప్‌తో సంబంధం లేకుండా నష్టపరిహారం వెంటనే ఇవ్వాలని, ఆన్లైన్లో లేని భూములకు నష్టపరిహారం అందించే విధంగా చర్యలు చేపట్టాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. కొల్లూరు మండలం తిప్పలకట్ట, పోతరలంక గ్రామాల్లో నష్టపోయిన పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు టి కృష్ణమోహన్, సిపిఎం మండల కార్యదర్శి వేములపల్లి వెంకటరామయ్య మాట్లాడారు. గత నాలుగేళ్ల నుండి నిత్యం వరదలతో రైతులు, కౌలురైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. నష్టపరిహారం గతం కన్నా రెట్టింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు పి నాగమల్లేశ్వరరావు, కె రామస్వామి పాల్గొన్నారు.



సన్మానిస్తున్న పారిశ్రామికవేత్త షంషూర్

టిడిపి నాయకులకు ఘన సన్మానం

ప్రజాశక్తి - పామూరు

టిడిపి ప్రభుత్వంలో నూతనంగా పదవులు పొందిన నాయకులను పారిశ్రామికవేత్త షేక్ షంషఉర్ నివాసంలో ఘనంగా సత్కరించారు. ఎఎంసి చైర్మన్ యారవ రమా శ్రీనివాసులు, ఎఎంసి వైస్ చైర్మన్ పాలపర్తి వెంకటేశ్వర్లు, మాజీ మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, టిడిపి మండల అధ్యక్షులు బొల్లా నరసింహారావు, అంచూరి వెంకటరెడ్డి, ఇర్రి కోటిరెడ్డి, హాస్పిటల్ డైరెక్టర్లు నర్సింగ్ సాంబయ్య, ముబీన మౌలాలి, కావేరి రసూల్, మెంటా నరసింహారావు, నీటి సంఘాల చైర్మన్ పాలపర్తి రమణయ్య, అమీర్ జాన్‌ను ఘనంగా సన్మానించారు.

మొక్కల పెంపకంతో పర్యావరణ రక్షణ

ప్రజాశక్తి - అద్దంకి

మండలంలోని తిమ్మాయపాలెం జెడ్‌పి ఉన్నత పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో రోటరీ ప్రతినిధులు మన్నం త్రిమూర్తులు, చప్పిడి వీర య్య, లేవి ప్రసాద్, తమ్మన శ్రీనివాసరావు, డాక్టర్ ఫణీంద్ర బాబు, బాచిన శివధర పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.

షరతుల్లేకుండా నష్టపరిహారం ఇవ్వాలి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

లంక గ్రామాల్లో పంటలు దెబ్బతిన్న రైతులు, కౌలు రైతులకు ఈ క్రాప్, ఆన్లైన్ వంటి షరతులతో సంబంధం లేకుండా నష్టపరిహారం అందించాలని సిపిఎం నాయకులు శాసన సభ్యులు నక్క ఆనందబాబును కోరారు. వ్యవసాయ కూలీలకు ఉపాధి చూపించాలని, నిత్యవసర సరుకులు ఇవ్వాలని, లంక సొసైటీ భూముల్లో సాగుదారులకు నష్టపరిహారం ఇవ్వాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. భట్టిప్రోలు మండలం ఓలేరు, పల్లిపాలెం, పెదపులివరు గ్రామాల్లో వరద ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు టి కృష్ణమోహన్, వేములపల్లి వెంకట్రామయ్య ఆయనను కలిసి మాట్లాడారు. గత ఆరేళ్లలో నాలుగు సార్లు కృష్ణా నది వరదలు వచ్చి రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలి పారు. గత వారం రోజులుగా కృష్ణానది వరదకు వాణి జ్య పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని అన్నారు. సొసైటీ భూముల సాగుదారులకు నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. వరదలతో మూడు నెలలపాటు వ్యవసాయ ఆధారిత



వినతిపత్రం అందిస్తున్న సిపిఎం నాయకులు

పనులు ఉండవు కాబట్టి పేదలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ప్రభుత్వం ఇస్తున్న బియ్యంతో పాటు నిత్యవసర సరుకులు ఇవ్వాలని, ఉపాధి హామీ పథకం ద్వారా లంక గ్రామాల ప్రజలకు పనులు చూపించాలని కోరారు. ఈ విషయంపై ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు స్పందిస్తూ సిఎంతో మాట్లాడి రైతులు నష్టపోకుండా పరిహారం అందిస్తామని హామీ ఇచ్చారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో సిపిఎం నాయకులు జి సుధాకర్, బిఎల్‌కె ప్రసాద్, పి మనోజ్ కుమార్, జి నాగరాజు, బి సుబ్బారావు పాల్గొన్నారు.

చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ఎపి చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మురుగుడు సత్యనారాయణ

ప్రజాశక్తి - చెరుకుపల్లి

కోనసీమ జిల్లా 'అంగర' చేనేత సహకార సంఘం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎపి చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మురుగుడు సత్య నారాయణ డిమాండ్ చేశారు. ఈనెల 6, 7 తేదీల్లో సత్తెనపల్లిలో జరుగుతున్న చేనేత కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలకు చేనేత కార్మికులు తరలిరావాలని కోరుతూ మండలంలోని రాజోలులో విస్తృతంగా పర్యటించారు. ఆ సహకార సంఘానికి ఆప్కో నుంచి రూ.కోటి రావాల్సి ఉందని తెలిపారు. ప్రభుత్వం నుంచి సుమారు రూ.2కోట్లు రావాల్సి ఉందని అన్నారు. ఈ స్థితిలో అంగర సహకార సంఘం కార్మికులకు పని చూపించలేని పరిస్థితి నెలకొన్నదని అన్నారు. అందుకనే కార్మికులు ఆందోళన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సహకార సంఘాల బకాయిలు వెంటనే



మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి ఎం సత్యనారాయణ

చెల్లించాలని కోరారు. సిఎం చంద్రబాబు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు. చేనేతలకు ఉచిత విద్యుత్తు, ఏడాదికి రూ.25వేల ఆర్థిక సహాయం, చేనేత ఉత్పత్తులపై జిఎస్టి వెంటనే అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దీపాల సత్యనారాయణ, గొట్టుముక్కల మురళీకృష్ణ పాల్గొన్నారు.

మత్స్యకారుల సమస్యపై నివేదిక ఇవ్వాలి

ప్రజాశక్తి - చీరాల

రొంపేరు, ఈపురుపాలెం స్ట్రైట్ కట్ సమస్యపై కమిటీ సభ్యులైన అధికారులు 10 రోజుల్లో నివేదిక ఇవ్వాలని కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ అధికారులను ఆదేశించారు. స్థానిక ఆర్డీఒ కార్యాలయంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. 1972లో కాల్వ సాటిలైట్ చిత్రాలు పరిశీలించాలని అధికారులకు సూచించారు. అధికారులు ఇచ్చే నివేదికలో 1980, 1990, 2000 నాటి సాటిలైట్ ఛాయాచిత్రాలు పొందుపర్చాలని అన్నారు. ఈపురుపాలెం స్ట్రైట్ కట్ వద్ద కాల్వ వంపుగా ఉంటేనే మత్స్యకారులకు మేలు జరుగుతుందని వాడరేవు సర్పంచ్ ఎరిపిల్లి రమణ, కమిటీ సభ్యులైన కనకరాజు, బాబ్జి, నారాయణరావు, కాంతారావు, డేవిడ్ కలెక్టర్‌కు వివరించారు. వెంకటేశ్వరరావు అనే వ్యక్తి కాల్వ ఆక్రమించి నిర్మాణాలు చేశారని ఫిర్యాదు చేశారు. దీంతో 40 బోట్లు దెబ్బతిన్నాయని తెలిపారు. కొందరు గాయ పడ్డారని అన్నారు. ఒక్కొక్క మత్స్యకారునికి రూ.లక్షకుపైగా



కలెక్టర్‌కు వివరిస్తున్న మాజీ సర్పంచ్ ఎరిపిల్లి రమణ

నష్టం వాటిల్లిందని తెలిపారు. సముద్రంలో వాయుగుండం, అల్పపీడనం, తుపాను వంటి విపత్తుల సంభవించినప్పుడు ఈ ప్రాంతంలో 2వేల బోట్లు భద్రపరచుకోవాల్సి ఉంటుందని అన్నారు. ఒక్కొక్క బోటుపై పది కుటుంబాలు ఆధారపడి ఉంటాయని అన్నారు. ఆక్రమణలు తొలగించి, పూర్వం ఉన్నట్లుగానే కాల్వ సరి చేయాలని కోరారు. సమావేశంలో చీరాల, బాపట్ల ఆర్డీఒలు టి చంద్రశేఖర్, పి గ్లోరియా, మత్స్యశాఖ జెడి శ్రీనివాస్ నాయక్ పాల్గొన్నారు.

సమన్వయంతో అభివృద్ధి చేయాలి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండల అభివృద్ధికి అధికారులు సమన్వయంతో పని చేయాలని ఎంపిపి డివి లలిత కుమారి కోరారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో శుక్రవారం సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేసే పథకాలను ప్రతి ఒక్కరికి అందేవిధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. కృష్ణా నది వరదలకు నష్టపోయిన రైతులు, కౌలు రైతులకు పంట నష్ట అంచనా చిత్తశుద్ధితో నిర్వహించాలని చెప్పారు. ప్రతి రైతుకు పరిహారం అందేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.



మాట్లాడుతున్న ఎంపిపి లలిత కుమారి

కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కౌతరపు పిచ్చయ్య శాస్త్రి, ఎం ఉషారాణి, జడ్పీటీసీ తిరువీధుల ఉదయభాస్కరి, ఎఒ జలజ పాల్గొన్నారు.



ప్రత్యేక పూజలలో ఎమ్మెల్యే కొండయ్య

వైభవంగా పారువేట ఉత్సవం

ప్రజాశక్తి - చీరాల

పట్టణంలో విజయదశమి సందర్భంగా పారువేట ఉత్సవం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఎన్ఆర్ అండ్‌పిఎం ఉన్నత పాఠశాల మైదానంలో ఏర్పాటు చేసిన దేవతా మూర్తులను శాసన సభ్యులు ఎంఎం కొండయ్య దర్శించుకున్నారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివార్లను దర్శించుకున్నారు.



సమావేశంలో వామపక్ష నాయకులు

మైక్రో ఫైనాన్స్ వేధింపులు ఆపాలి

ప్రజాశక్తి - బాపట్ల

మైక్రో ఫైనాన్స్ సంస్థల ద్వారా ఇచ్చిన రుణాలు రద్దు చేయాలని వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక అంబేద్కర్ భవన్లో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో నాన్ బ్యాంకింగ్ సంస్థలు ఇచ్చే రుణాలు రద్దు చేయాలని, మైక్రో ఫైనాన్స్ సంస్థల వేధింపులు ఆపాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు మేకల ప్రసాద్ కోరారు. ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థలు, మైక్రో ఫైనాన్స్ సంస్థలు వడ్డీ వ్యాపారులు పేద ప్రజలకు అధిక వడ్డీలకు అప్పులు ఇచ్చి విచక్షణా రహితంగా వసూలు పద్ధతిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ సంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి సింగరకొండ, సిపిఎం జిల్లా నాయకు లు పి కొండయ్య, భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు విజయ్, బీఎస్పీ జిల్లా అధ్యక్షులు గుదే రాజారావు, అరుణోదయ నాయకురాలు మరియమ్మ, ఐఎఫ్టియు నాయకులు రాఘవులు, కొచ్చర్ల వినయ్ రాజు, సుభాషిణి పాల్గొన్నారు.



వినతి పత్రం ఇస్తున్న కౌలు రైతు నాయకులు

కౌలు రైతులకు రుణాలు ఇవ్వాలి

ప్రజాశక్తి - కారంచేడు

కౌలు రైతులకు రుణాలు ఇవ్వాలని మండలంలోని స్వర్ణ బ్యాంకు మేనేజర్‌కు కౌలు రైతు సంఘం నాయకులు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం కౌలు కార్డులున్న రైతుకు రుణాలు ఇవ్వాలని కోరారు. ఎస్ఎల్‌బిసి కౌలు రైతులకు రుణాలు ఇవ్వాలని బ్యాంకర్లకు ఇచ్చిన ఆదేశాలు అమలు చేయాలని కెనరా బ్యాంక్ మేనేజర్‌కు ఇచ్చిన వినతి పత్రంలో కోరారు. కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి కొండయ్య, జిల్లా సహాయ కార్యదర్శి పి ఏడుకొండలు, వరికూటి నాగేశ్వరరావు, చింతపల్లి హనుమంతరావు, బలరామకృష్ణ, వెంకటేశ్వర్ల, కూరాకుల ప్రకాశరావు, ఇశ్రాయేలు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి - అద్దంకి

గ్రంథాలయ భవన సాధన సమితి ఆధ్వర్యంలో ఈ నెల 6న గొరకాయపాలెం ఎంఆర్‌సి నందు 'ఆధునిక గ్రంథాలయాలు ఆవశ్యకత' అనే అంశంపై వ్యాసరచన పోటీ నిర్వహిస్తున్నట్లు కెవి శ్రీనివాసరావు, రవిశంకర్ తెలిపారు. ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలల విద్యార్థులు పాల్గొనవచ్చని తెలిపారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు ఎంఇఒ కెవి శ్రీనివాసరావుకు అందజేయాలని తెలిపారు.

'జంకె', 'వెన్నా'లకు కీలక పదవులు

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం నియోజకవర్గ వైసిపి నేతలను ఆ పార్టీ అధిష్టానం కీలక పదవుల్లో నియమించింది. ఎపిఐఐసి మాజీ చైర్మన్, మార్కాపురం మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డిని సెంట్రల్ ఎగ్జికూటివ్ కౌన్సిల్ మెంబర్‌గా నియమించారు. గతంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా పనిచేశారు. ప్రస్తుతం నెల్లూరు పార్లమెంటు నియోజకవర్గ పరిశీలకులుగా జంకె వెంకటరెడ్డి వ్యవహరిస్తున్నారు. వైసిపి రాష్ట్ర కార్యదర్శిగా కొనసాగుతున్న వెన్నా హనుమారెడ్డి స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబరుగా నియమితులయ్యారు. ఈ మేరకు వైసిపి కేంద్ర కార్యాలయం నుంచి ప్రకటన వెలువడింది.

సర్వేల పేరుతో ఇబ్బందులు

సచివాలయం ఎదుట రైతుల నిరసన

ప్రజాశక్తి-మార్కాపురం

మండలంలోని పెద్దనాగులవరంలో రెవెన్యూ అధికారులు భూముల రీ సర్వే జరుగుతుందని చాటింపు వేశారు. రైతులు తమతమ భూములకు సబంధించిన పట్టాదారు పాస్ పుస్తకాలు జిరాక్స్ కాపీలు, ఇతర పత్రాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఆధారాలన్నీ శుక్రవారం ఆ గ్రామ సచివాలయంలో అందజేయాలని సూచించారు. సర్వే విషయం తెలుసుకున్న భూ యజమానులంతా అధికారులు చెప్పిన సమయానికి సచివాలయానికి చేరుకున్నారు. అక్కడ ఎవ్వరూ అందుబాటులో లేరు. అందుబాటులో ఉన్న ఒకరిద్దరు అందజేసే జిరాక్స్ పత్రాలు తమవద్దపోతే బాధ్యులం కాదంటూ నిర్లక్ష్యపు సమాధానం వచ్చింది. ఆధారాలతో రమ్మన్నారు... పత్రాలు పోతే మాకు తెలియదంటున్నారు... హక్కు పత్రాలతో హాజరవ్వాలని కోరిన విఆర్ఓ, సర్వేయర్, ఇతర సిబ్బంది ఎక్కడని రైతులు నిలదీశారు. సిబ్బంది నిర్లక్ష్యానికి నిరసనగా సచివాలయం ఎదుట



సచివాయం ఎదుట ప్రజల నిరసన

బైఠాయించారు. నిరసనతో నినాదాలు చేశారు. విఆర్ఓ, సర్వేయర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆందోళనలో తురక శీనయ్య, తురక అలివేలమ్మ, ఓర్సు వెంకటలక్ష్మమ్మ, తురక వెంకటస్వామి, ఉప్పు ఆదిలక్ష్మి, చల్లా సాలమ్మ, తమ్మిశెట్టి సాంబమ్మ, పిన్నిక నడిపి అల్లూరయ్య, పిన్నిక చిన్న అల్లూరయ్య, రేపని వెంకటేశ్వర్లు, ఓర్సు అడివయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎఎంసి మాజీ చైర్మన్ 'మలిపెద్ది' మృతి

ప్రజాశక్తి-మార్కాపురం



వెంకటసుబ్బయ్య

మార్కాపురం పట్టణ వాసి, ఆర్యవైశ్య ప్రముఖులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మలిపెద్ది వెంకట సుబ్బయ్య(87) అనారోగ్యంతో బాధపడుతూ గురువారం అర్ధరాత్రి మృతి చెందారు. మార్కాపురం పట్టణంలో ప్రసిద్ధిగాంచిన శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి దేవస్థానం ట్రస్ట్‌బోర్డు చైర్మన్‌గా కూడా పనిచేశారు. మాజీ ఎమ్మెల్యే కెపి కొండారెడ్డి ముఖ్య అనుచరుల్లో మలిపెద్ది ఒకరుగా ఉన్నారు. ఆయనకు భార్య, ముగ్గురు కుమారులు, నలుగురు కుమార్తెలు ఉన్నారు. తొలి మార్కెట్ యార్డు చైర్మన్ మలిపెద్ది వెంకటసుబ్బయ్య బాధ్యతలు చేపట్టారు. మాజీ ఎమ్మెల్యే కెపి కొండారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి, వైసిపి మార్కాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే అన్నా వెంకటరాంబాబు, శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి దేవస్థానం ట్రస్ట్‌బోర్డు మాజీ చైర్మన్ పెనుగొండ కేశవరావు ఇతర ప్రముఖులు మలిపెద్ది భౌతికాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

టీడీపీలోకి 40 కుటుంబాల చేరిక

ప్రజాశక్తి-గిద్దలూరు

స్థానిక టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి సమక్షంలో పట్టణంలోని 7వ వార్డు టీడీపీ నాయకులు బిల్లా రమేష్ ఆధ్వర్యంలో 40 కుటుంబాలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికీ టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వైసిపి పాలనలో కార్యకర్తలకు కానీ, రాష్ట్ర ప్రజలకు కానీ ఎటువంటి మేలు జరగలేదని, రాష్ట్రంలో అరాచకం, సంక్షోభం తప్ప అభివద్ధి శూన్యమని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి సంక్షేమాన్ని అందిస్తూ ప్రజాపాలన కొనసాగిస్తుందని, అందుకు మద్దతుగా నేడు తాము టిడిపిలో చేరుతున్నట్లు, ఎమ్మెల్యే అశోక్



టీడీపీలో చేరిన వారితో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి

రెడ్డికి మద్దతుగా తాము నిలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేశావలి, సొసైటీ బ్యాంక్ చైర్మన్ దుత్తా బాల ఈశ్వరయ్య, కౌన్సిలర్ లోక్కు రమేష్, ప్రధాన కార్యదర్శి పందీటి రజిని బాబు మరియు వైసీపీని వీడి టీడీపీలో చేరిన షేక్ అబ్దుల్లా, ఆషిక్, షేక్ మున్నా, ఖాదర్, రహమతుల్లా, మాలిక్, అల్తాఫ్, నూర్, హుస్సేన్, అమీర్, వినోద్ తదితర నాయకులు పాల్గొన్నారు.

వల్లూరమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే జనార్ధన్

ప్రజాశక్తి-టంగుటూరు



ఆలయంలో జనార్దన్ దంపతులు

విజయదశమి సందర్భంగా టంగుటూరు మండలం వల్లూరులోని శ్రీ వల్లూరమ్మ దేవాలయంలో అమ్మవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. భక్తులు వందల సంఖ్యలో తమ వాహనాలకు దేవాలయ పురోహితులచే పూజలు చేయించుకున్నారు. భక్తులతో దేవాలయం కిటకిటలాడింది. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు సతీమణి నాగసత్య లతతో కలిసి దేవాలయంలో వల్లూరమ్మను దర్శించుకొని పూజలు నిర్వహించారు. దేవాలయ ఈఓ రమేష్ దేవాలయ సంప్రదాయం ప్రకారం ఎమ్మెల్యే జనార్ధన్ దంపతులకు స్వాగతం పలికి శాలువా కప్పి సత్కరించారు. తెలుగుదేశం పార్టీ సీనియరు నాయకులు దామచర్ల పూర్ణచంద్రరావు దంపంతులకు స్వాగతం పలికి, శాలువా కప్పి సత్కరించారు. దేవాలయంలో పూర్ణచంద్రరావు దంపతులు పూజలు నిర్వహించారు. భక్తులకు దర్శన ఏర్పాట్లను దేవాలయ ఈఓ బి రమేష్ పర్యవేక్షించారు.



కన్వెన్షన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అశోక్ రెడ్డి

తిరుమల కన్వెన్షన్ ప్రారంభం

ప్రజాశక్తి-గిద్దలూరు

పట్టణంలోని ఒంగోలు రోడ్డులో తంబళ్లపల్లి గ్రామానికి చెందిన శీలం శివారెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన తిరుమల కన్వెన్షన్‌ను ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నిర్వాహకులతో మాట్లాడుతూ కన్వెన్షన్‌లో శుభకార్యాలు బాగా జరిగి మంచి లాభాలు ఆర్జించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, టీడీపీ నాయకులు దప్పిలి కాశిరెడ్డి, పట్టణ టీడీపీ అధ్యక్షులు సయ్యద్ శానేశావలి, వైస్ చైర్మన్ గోడి ఓబుల్ రెడ్డి, గిద్దలూరు మండల పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, బీసీ నాయకులు నంది శ్రీను, అంబవరం శ్రీనివాసరెడ్డి, పట్టణ కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రెండు తలల దూడ జననం

ప్రజాశక్తి-పొదిలి

మండలంలోని కుంచేపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ఉన్నగురవాయపాలెంలో గురువారం అరుదైన సంఘటన చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన అన్నపురెడ్డి వెంకటరెడ్డి అనే రైతు వద్ద ఉన్న గేదె రెండు తలల పెయ్య దూడకు జన్మనిచ్చింది. ఈ విషయం తెలిసిన గ్రామస్తులు, ఇరుగు పొరుగు గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి రెండు తలల దూడను చూసి ఆశ్చర్యపోతున్నారు. స్థానికులు



రెండు తలల దూడ

దీన్ని శుభసూచకంగా భావిస్తుండగా, వైద్యపరంగా ఇది జన్యు లోపమని పశు వైద్యులు చెబుతున్నారు.

సూపర్ జిఎస్టి.. సూపర్ సేవింగ్స్‌పై అవగాహన

ప్రజాశశక్తి-యర్రగొండపాలెం

రైతులకు అవసరమయ్యే వ్యవసాయ పరికరాల కొనుగోలులో ఎన్డీయే ప్రభుత్వం సవరించిన నూతన విధానం జీఎస్టీ 2.0 పన్నుల తగ్గింపుతో రైతులకు ఎంతో లబ్ధి చేకూరుతుందని ఏఎంసి చైర్మన్ చేకూరి సుబ్బారావు అన్నారు. శుక్రవారం వ్యవసాయ శాఖాధికారిణి కె నీరజ ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ కార్యక్రమంపై రైతులకు అవగాహనా కల్పిస్తూ వ్యవసాయ శాఖ కార్యాలయం నుంచి ప్రధాన రహదారిపై పట్టణంలో అంబేద్కర్ సెంటర్ వరకు ప్లకార్డ్స్ ప్రదర్శన చేస్తూ ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించారు. ముందుగా జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. అనంతరం రైతు సేవ కేంద్రంలో సుబ్బారావు మాట్లాడుతూ తగ్గిన జీఎస్టీ పన్నుల ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. చాలా వరకు ఆర్థిక వెసులుబాటు కలుగుతుందని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చిట్టేల వెంగళరెడ్డి, మంత్రునాయక్, కంచర్ల సత్యనారాయణ గౌడ్, యపర్తి వీరయ్య, రాములు, రైతులు పాల్గొన్నారు.



యర్రగొండపాలెంలో జిఎస్‌టిపై ర్యాలీ

గిద్దలూరు రూరల్: గిద్దలూరు మండలం, ముండ్లపాడు గ్రామంలో శుక్రవారం మండల వ్యవసాయ అధికారి వై విజయ భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కె సీతారామయ్య పాల్గొని భారతదేశ ప్రభుత్వం 56వ కౌన్సిల్‌లో ఈ నిర్ణయం తీసుకుందని, కొత్త జీఎస్టీ రేట్లు సెప్టెంబర్ 22 నుంచి అమలులోకి వచ్చాయని తెలిపారు. అనంతరం గ్రామంలో ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శేషగిరి, కో-ఆప్షన్ మెంబర్ సైదుమయ్య, వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు, గ్రామ రెవెన్యూ అధికారి వెంకట రామయ్య, విస్తరణ అధికారి శ్రీకాంత్‌రెడ్డి, వ్యవసాయ సహాయకులు సిద్దయ్య, సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

పెద్దదోర్నాల: వ్యవసాయ యంత్రాలు, డ్రిప్ ఇరిగేషన్ పనిముట్లు సబ్సిడీ ద్వారా పొంది ఉపయోగించుకోవాలని ఎంపీడీవో ఎం నాసర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం నాడు పట్టణంలో వ్యవసాయ శాఖ అధికారి జవహర్‌లాల్ నాయక్ ఆధ్వర్యంలో సూపర్ జిఎస్‌టి సూపర్ సేవింగ్స్‌లో భాగంగా రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీడీవో ఎం నాసర్‌రెడ్డి మాట్లాడుతూ రైతులు సూపర్ జిఎస్‌టి సూపర్ సేవింగ్స్‌లో భాగంగా వ్యవసాయ శాఖ ట్రాక్టర్లు డ్రిప్ ఇరిగేషన్ సింగర్స్ డ్రోన్స్, పనిముట్లు జిఎస్టి 12 నుంచి ఐదు శాతం వరకు తగ్గించినట్లు తెలిపారు. దోర్నాల పట్టణంలో టిడిపి నాయకులతో కలిసి అధికారులు ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీవో ఎం నాసర్‌రెడ్డి వ్యవసాయ శాఖ అధికారి జవహర్ లాల్ నాయక్, డిప్యూటీ తహశీల్దార్ సాలమ్మ, టిడిపి నాయకులు మాబు, కృష్ణ, తుమ్మలు, సుబ్బరాయుడుతో పాటు రైతులు ఆర్ఎస్కే సిబ్బంది పాల్గొన్నారు. పలువురు జనసేన నాయకులు మురళి, పలువురు టిడిపి నాయకులు, రైతులు, ఆర్ఎస్కే సిబ్బంది పాల్గొన్నారు.

వైసీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్‌గా పిడతల ప్రవీణ్ కుమార్‌రెడ్డి

ప్రజాశక్తి-గిద్దలూరు

వైసిపి గిద్దలూరు నియోజకవర్గ నాయకులు పిడతల ప్రవీణ్ కుమార్‌రెడ్డి స్టేట్ వైసీపీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్‌గా నియమితులయ్యారు. తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుంచి మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ల జాబితాలు విడుదల చేయగా, అందులో పిడతల ప్రవీణ్ కుమార్‌రెడ్డికి స్థానం లభించింది. స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్‌గా నియమితులైన ప్రవీణ్ కుమార్‌రెడ్డికి పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్‌గా బాధ్యతలు అప్పగించిన జగన్ మోహన్‌రెడ్డికి, వైవి సుబారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

వైపాలెం 'కూటమి'లో కుమ్ములాట

బీజేపీ, టీడీపీ నాయకుల డిష్యుం డిష్యుం • అబ్బే.. అదేం లేదన్న ఎరిక్షన్‌బాబు

ప్రజాశక్తి-పుల్లలచెరువు

యర్రగొండపాలెం నియోజకవర్గంలో కూటమి పార్టీల మధ్య కుమ్ములాట మొదలైంది. గత నెల 29న దోర్నాల మండలానికి చెందిన బీజేపీ నాయకులు ప్రభుత్వ పథకాల్లో కూటమి ధర్మం ప్రకారం దక్కాల్సిన వాటా, పనుల విషయాలు మాట్లాడేందుకు యర్రగొండపాలెం టీడీపీ కార్యాలయంలోని ఆ పార్టీ ఇన్‌చార్జి ఎరిక్షన్‌బాబు వద్దకు వెళ్లారు. అయితే బీజేపీ నాయకులపై అక్కడే ఉన్న టీడీపీ నాయకులు భౌతిక దాడికి దిగిన విషయం యర్రగొండపాలెం నియోజకవర్గంలో హాట్ టాపిక్‌గా మారింది. వెంటనే నష్టనివారణ చర్యలకు దిగిన ఎరిక్షన్‌బాబు స్థానిక బీజేపీ ఇన్‌చార్జ్ ఎనుముల నాగేశ్వరరావును పార్టీ కార్యాలయానికి పిలిపించుకుని ప్రెస్‌మీట్ పెట్టి ఈ వార్తను ఖండించారు. పనుల కోసం వాటాలు పంచుకోవడం కుదరకే కూటమిలో కుమ్ములాటలు మొదలయ్యాయని పార్టీ కార్యకర్తలు అంటున్నారు. అంతేకాకుండా వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ సత్తా చూపి ఎరిక్షన్‌బాబుకు తగిన గుణపాఠం చెబుతామని గట్టిగా చెబుతున్నారు. ఇది ఇలానే కొనసాగితే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమికి గడ్డు పరిస్థితి ఎదురయ్యే అవకాశం ఉందని అంటున్నారు. జిల్లా పార్టీ నాయకత్వం కల్పించుకుని నియోజకవర్గ కూటమిలోని మూడు పార్టీల పరిస్థితి చక్కదిద్దకుంటే కూటమికి ఎదురు దెబ్బ తగిలే అవకాశం ఉందని కొందరు అంటున్నారు. ఎరిక్షన్‌బాబు ఒంటెద్దు పోకడతో నియోజకవర్గంలోని కూటమిలో అన్ని గ్రామాల్లోనూ గ్రూపులు ఏర్పడ్డాయని చెబుతున్నారు. గత ప్రభుత్వంలో వైసీపీలో క్రియాశీలకంగా ఉన్న నాయకులే ఇప్పుడు కూడా గ్రామాల్లో పెత్తనం చేస్తున్నారని, ఇదేం న్యాయమని బహిరంగంగానే నియోజకవర్గంలో పలువురు కార్యకర్తలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

అనుమతి లేకుంటే చర్యలు: ఎస్ఐ

ప్రజాశక్తి-సంతనూతలపాడు

అనుమతి లేకుండా దీపావళి మందులను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సంతనూతలపాడు సబ్ ఇన్స్పెక్టర్ వేజెండ్ల అజయ్ బాబు హెచ్చరించారు. సంతనూతలపాడులో దీపావళి మందుల విక్రయించే వివిధ దుకాణాలను సబ్ ఇన్‌స్పెక్టర్ అజయ్‌బాబు, పోలీస్ సిబ్బందితో శుక్రవారం తనిఖీ చేశారు. విక్రయదారులు తప్పనిసరిగా ప్రభుత్వ పర్మిషన్ తీసుకోవాలని, లేనిచో కఠిన చర్యలు తీసుకుంటామని సబ్ ఇన్‌స్పెక్టర్ అజయ్ బాబు హెచ్చరించారు.




పూజారులతో మాట్లాడుతున్న డీఎస్పీ మహమ్మద్ మోయిన్

నూజిల్లపల్లిలో ఉత్కంఠ

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని నూజిల్లపల్లిలో దసరా పండగ రోజు తీవ్ర ఉద్రిక్తత నెలకొన్నది. గ్రామంలో రాజరాజేశ్వరి స్వామి దేవాలయంకు చెందిన 31 ఎకరాల భూమిలో పూజారులకు 21 ఎకరాలు, ధర్మకర్తల వాటా మూడు ఎకరాలు, స్వస్తి వాచకులకు కేటాయించిన నాలుగు ఎకరాలు గా ఉండేది. అయితే 31 ఎకరాలు పూజారులే అనుభవిస్తున్నారనేది ఇక్కడ వివాదానికి ప్రధాన కారణమైంది. దీంతో దేవాలయంలో నిర్వహించాల్సిన పూజలు ఆగిపోయాయి. పూజారుల వైపు కొంతమంది, ధర్మకర్తల వైపుకొంతమంది గ్రామస్తులు చేరిపోయారు. చివరికి వివాదం రాజకీయ రంగు పూసుకుంది. చీరాల డిఎస్పి మహమ్మద్ మోయిన్, చీరాల ఆర్డీఒ చంద్రశేఖర్ నాయుడు, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సూర్య ప్రకాశరావు, తహశీల్దారు పి సింగారావు, పంగులూరు గ్రూపు దేవాలయాల ఇఒ ఉప్పలమర్తి శ్రీనివాసరావు పలుమార్లు పూజారులు, ధర్మకర్తలతో మాట్లాడారు. గురువారం రాత్రి నుండి గ్రామంలోనే ఉండి సమస్య పరిష్కరించే దిశగా ప్రయత్నాలు చేశారు. అయితే ఆ ప్రయత్నాలు ఫలించలేదు. స్వామివారి ఉత్సవ విగ్రహాలను దేవాలయం నుండి బయటకు తీయాలంటే ధర్మకర్తలే తీయాలి. పూజారులు పూజ చేయడానికి వచ్చిన, అందుకు ధర్మకర్తలు అంగీకరించలేదు. సమస్య పరిష్కారం అయ్యే వరకు తాము అంగీకరించమని ధర్మకర్తలు దేవాలయం గడప దగ్గర కూర్చున్నారు. పూజారులు ధర్మకర్తలు ఉత్సవ విగ్రహాలను బయటకు తీస్తేనే తాము కార్యక్రమాన్ని నిర్వహిస్తామని భీష్మించి కూర్చున్నారు. ఇరు వర్గాల మధ్య సమన్వయం కుదరలేదు. దీంతో అధికారులు దేవాలయానికి తాళాలు వేయించి వెనుతిగారు. అప్పటివరకు గ్రామం మొత్తం ఉత్కంఠతతో ఉండిపోయింది.



జ్యోతిర్మయి బాబు దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

జ్యోతిర్మయి బాబు కృషి ప్రశంసనీయం

ప్రజాశక్తి - పంగులూరు

ఉపాధ్యాయునిగా గత 36ఏళ్లుగా కృషి చేసి ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్దిన జ్యోతిర్మయి బాబు సేవలు అభినందనీయమని పలువురు వక్తలు అన్నారు. స్థానిక ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయునిగా పని చేస్తూ గత నెల 30న ఉద్యోగ విరమణ పొందిన నూక తోటి జ్యోతిర్మయి బాబు సన్మాన సభ పాఠశాల ఆవరణలో నిర్వహించారు. భార్యా, భర్తలు ఇద్దరూ ఉపాధ్యాయులుగా చేసిన సేవలను పలువురు ప్రశంసించారు. జ్యోతిర్మయిబాబు దంపతులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంఇఒ నాగభూషణం, వీరాంజనేయులు, చిలుకూరి శ్రీనివాసరావు, కంకణాల శ్రీనివాసరావు, గుర్రం వరప్రసాద్, రిటైర్డ్ హెచ్ఎం కొప్పోలు రమాదేవి, జ్యోతిర్మయి బాబు సోదరులు పాల్గొన్నారు. మాట్లాడారు.

8 నుంచి ఆటలపోటీలు

ప్రజాశక్తి - పంగులూరు

చీరాల డివిజన్ ఎస్‌జిఎఫ్ గేమ్స్ ఈనెల 8 నుండి ప్రారంభమవుతాయని మండలంలోని చందలూరు జెడ్‌పి ఉన్నత పాఠశాల పిడి కె ప్రతిమ తెలిపారు. అండర్ -14, 17 బాలికల వాలీబాల్ పోటీలు మార్టూరు మండలం కోలాలపూడి జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో జరుగుతాయని చెప్పారు. ఈనెల 9న అండర్ -14, 17 బ్యాడ్మింటన్ బాలుర, బాలికల పోటీలు, అండర్ -14, 17 బాలుర వాలీబాల్ పోటీలు వేటపాలెం మండలం పందిళ్ళపల్లి జెడ్‌పి హై స్కూలులో జరుగుతాయని చెప్పారు. 10న కబడ్డీ పోటీలు ఇంకొల్లు జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో జరుగుతాయని తెలిపారు. ఎంపికైన విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు అర్హులౌతారని తెలిపారు.

మతోన్మాదంతో సామాజిక న్యాయానికి తూట్లు



మాట్లాడుతున్న కెవిపిఎస్ నాయకులు జయరాజు

ప్రజాశక్తి - చీరాల

కుల వివక్ష నిర్మూలన, దళితులపై దాడులు అరికట్టడమే లక్ష్యంగా కెవిపిఎస్ పనిచేస్తుందని కెవిపిఎస్ రాష్ట్ర నాయకులు లింగం జయరాజు అన్నారు. ముక్కోణం పార్కు సెంటర్లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద కెవిపిఎస్ 28వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎన్ బాబురావు, ఎం వసంతరావు, గుంటగాని ఇమ్మానుయేలు, మున్సిపల్ జిల్లా కార్యదర్శి బి సుబ్బారావు, వై ప్రసాద్, ఐఎల్టీడి ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు గోసాల సుధాకర్, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు కుర్ర రామారావు, బి పిచ్చయ్య, కట్ట గోపాల్, శీలం రవికుమార్ పాల్గొన్నారు.

హనుమంతునిపాడు : కెవిపిఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కెవిపిఎస్ జెండా స్థానిక అంబేద్కర్ విగ్రహ ప్రాంణంగాంలో కత్తి ఏబు ఆవిష్కరించారు. కెవిపిఎస్ సీనియర్ నాయకులు బడుగు వెంకటేశ్వర్లు మాట్లాడారు. కెవిపిఎస్ 1998లో ఏర్పడిందని తెలిపారు. జస్టిస్ పున్నయ్య ఏసభ్య కమిషన్ కెవిపిఎస్ పోరాటంతో ఏర్పడిందని తెలిపారు. కేంద్రంలోని మతోన్మాద బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం రాజ్యాంగ హక్కులు కాలరాస్తుందని అన్నారు. మతంపేరుతో సామాజిక న్యాయానికి తూట్లు పొడుస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు కొమ్మల చిన్న రామయ్య, నాగులూరి వెంకటేశ్వర్లు, గురునాథం రాములు, సూరిరెడ్డి రమణారెడ్డి పాల్గొన్నారు.



జెండా ఆవిష్కరిస్తున్న కెవిపిఎస్ నాయకులు

రోడ్డు ప్రమాదంలో మాజీ సైనికోద్యోగి మృతి

ప్రజాశక్తి - బాపట్ల

పట్టణంలో దరివాద కొత్తపాలెంకు చెందిన మాజీ సైనికుడు గంపాల వెంకట సుబ్బారెడ్డి (46) పిట్టలవాని పాలెం మండలం చందోలు ఎస్‌బిఐలో గార్డుగా పని చేస్తూ విధుల అనంతరం ద్విచక్ర వాహనంపై బాపట్లకు వస్తుండగా మార్గమధ్యంలో నందిరాజు తోట వద్ద 216 జాతీయ రహదారిపై ఎదురుగా వస్తున్న టాటా ఏసీ వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందారని ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. ప్రమాదంలో ద్విచక్ర వాహనం సైతం రోడ్డుపై పడిన రాపిడికి నిప్పురవ్వలు ఎగిసిపడటంతో పెట్రోల్ ట్యాంకుకు నిప్పు అంటుకొని పూర్తిగా దగ్ధమైంది. ప్రమాదానికి కారణమైన టాటా ఏసీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం స్థానిక ఏరియా వైద్యశాలకు తరలించారు. మజీ సైనికుడి మృతి పట్ల మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తాంర్ర సాంబశివరావు, పలువురు మాజీ సైనిక ఉద్యోగులు నివాళులర్పించారు. ఆయనకు భార్య, కుమారుడు కుమార్తె ఉన్నారు. టాటా ఎసి డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

వృత్తివిద్యా కోర్సు పూర్తి చేసిన విద్యార్థులు

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని చందలూరు జెడ్‌పి ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులు సమగ్ర శిక్ష వృత్తి విద్య కోర్సులు పూర్తి చేసినట్లు పాఠశాల హెచ్ఎం చందలూరు గిరిజ తెలిపారు. ఎలక్ట్రానిక్ ట్రేడ్స్‌కు సంబంధించి ట్రైనర్ టి లక్ష్మీ తిరుపతమ్మ చందలూరులోని రాము ఎలక్ట్రానిక్ షాపులో సెప్టెంబర్ నెల 22 నుండి అక్టోబర్ 1 వరకు ప్రయోగాత్మక శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఇంటర్న్ షిప్‌కు అవకాశం కల్పించిన చిలుకూరి రామకృష్ణ, సహకరించిన సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.

పీసీపల్లి : వృత్తి విద్య చదువుతున్న విద్యార్థులకు క్షేత్రస్థాయిలో పర్యటించినట్లు ఒకేషనల్ ట్రైనర్ పల్నాటి నాగార్జునరెడ్డి, షేక్ మసీర తెలిపారు. స్థానిక జడ్పీ హైస్కూల్లో 10వ తరగతి చదువుతున్న ఐటీ, ఐటిఈఎస్, ఎలక్ట్రానిక్ ట్రేడ్లు అభ్యసిస్తున్న వారిని, క్షేత్ర పర్యటనలో 10 రోజుల పాటు ఆయా ప్రాంతాలకు తీసుకువెళ్లారు. విద్యార్థులను ఆన్‌లైన్, సేవా సర్వీసు, బ్యాంకింగ్ సేవ, వివిధ రకాల దరఖాస్తులను పూర్తి చేసే విధానంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఒకేషనల్ జిల్లా కో ఆర్డినేటర్ కిషోర్, హెచ్ఎం ఎస్ సుబ్బరామయ్య ఉన్నారు.

టిడిపి అధ్యక్షుడు మృతి

ప్రజాశక్తి - సంతమాగులూరు



జి వెంకట్రావు (50)

మండలంలోని అడవిపాలెంకు చెందిన టిడిపి మండల అధ్యక్షులు గాడిపర్తి వెంకట్రావు (50) బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. బుధవారం రాత్రి తన కారులో అద్ద రోడ్డు నుండి తన స్వగ్రామమైన అడవిపాలెం, గుంటూరు, కర్నూలు రహదారిపై డ్రైవింగ్ చేసుకుంటు వెలుతుం డగా కామేపల్లి, వెల్లలచెరువు మధ్య ముందుగా వెళుతున్న దమ్ము ట్రాక్టర్‌ను తప్పించబోయి ఢీకొన్నాడు. దీంతో కారు ముందు భాగం నుజ్జు నుజ్జు అయ్యింది. తీవ్ర గాయాలైన ఆయనను గుంటూరు కిమ్స్ హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతు గురువారం తెల్లవారు జామున మృతి చెందారు. ఆయన మృతి తనకు తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిం దని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. పార్టీ తరపున, వ్యక్తిగతంగా అన్ని విధాల అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

ఉపాధి కూలీలు కేవైసీ చేయించుకోవాలి

ప్రజాశక్తి - సిఎస్పురం రూరల్

ఉపాధి హామీ పథకంలో పనికి వెళుతున్న కూలీలందరూ ఈకేవైసీ చేయించుకోవాలని ఎపిఒ వల్లపు శ్రీనివాస నాయక్ అన్నారు. 2026-27 ఆర్థిక సంవత్సరంలో చేపట్టబోయే పనులు గుర్తించేందుకు అన్ని పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహించారు. కూలీలకు కేటాయించే పనులు గ్రామస్తుల భాగస్వామ్యంతో గుర్తించనున్నట్లు చెప్పారు. ఈ నెల 30వరకు జరుగుతాయని అన్నారు. కార్యక్రమంలో ఈసీ వెంకట్రావు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

పీసీపల్లి : ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ సోమవారం లోపు ఈకేవైసీ చేయించుకోవాలని ఎపిఒ కె కొండయ్య తెలిపాడు. గ్రామాల్లో ఉపాధి పనులు గుర్తించేందుకు ఫీల్డు అసిస్టెంట్లు నాయకులతో సమన్వయం చేసుకుని పనులు గుర్తించాలని సూచించారు. భవిష్యత్తులో ఈకేవైసీ చేయించుకున్న వారికే ఉపాధి హామీ పథకంలో పనులు, ఇతర ప్రభుత్వ రాయితీలు, సౌకర్యాలు కల్పిస్తారని తెలిపారు.



ఎమ్మెల్యేను సత్కరిస్తున్న ఆలయ కమిటీ

సాయిబాబా వేడుకల్లో డాక్టర్ ఉగ్ర

ప్రజాశక్తి - కనిగిరి

స్థానిక షిరిడి సాయిబాబా దేవస్థానంలో విజయదశమి సందర్భంగా సాయిబాబా 107వ మహాసమాధి వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొని బాబాను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థానం కమిటీ ప్రతినిధులు ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రను ఘనంగా సత్కరించారు. పిప్పళ్ల ప్రసాదు నిర్వహించిన సాయిగాన లహరి భక్తులను ఆకట్టుకుంది. డిసిఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి, ఎఎంసి చైర్మన్ యారవ రమాదేవి, శ్రీనివాసులు, దేవకి వెంకటేశ్వర్లు, కనిగిరి సొసైటీ ఛైర్మన్ అద్దంకి రంగబాబు, డిఎస్‌పి సాయి ఈశ్వర్, సిఐ ఖాజావలి, ఎస్ఐ శ్రీ రామ్, తహశీల్దారు ఆకుల రవిశంకర్ నాయుడు, కొప్పరపు సత్యాలు, బాలు ఓబులురెడ్డి, కుందురు తిరుపతిరెడ్డి, బోయళ్ళ తిరుపతి రెడ్డి, కొలిపర్తి మారుతి కుమార్, వాగిచెర్ల వెంకటేశ్వర్లు, గాదంశెట్టి ప్రసాదు, తాళ్లూరి చంగాలయ్య, పసుపులేటి అరుణోధర్, పల్లా మాలకొండరాయుడు పాల్గొన్నారు.

వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - పర్చూరు

మండలంలో ప్రజలు అల్లోపతి వైద్య సేవలతో పాటు హోమియో, ఆయుర్వేద వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలని ఉప్పుటూరు డాక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. స్థానిక సిహెచ్‌సిలో గురువారం హోమియో ఆయుర్వేద వైద్య సేవలు అందజేశారు. పర్చూరు సిహెచ్‌సి, ఆయుష్ సమన్వయంతో సెప్టెంబర్ 17న ప్రారంభించిన స్వాస్థ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ ముగిసినట్లు తెలిపారు. ఆయుర్వేద డాక్టర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బైకును ఢీకొట్టిన కారు

ప్రజాశక్తి - అద్దంకి

అద్దంకి, సింగరకొండ రోడ్డులోని ద్వారకా నగర్ వద్ద కారు బైకును ఢీ కొట్టిన ప్రమాదంలో బైకుపై ఉన్న కరుణాకర్ అనే వ్యక్తికి కాలు విరిగింది. ద్వారకా నగర్‌లో నివాసం ఉంటున్న కందుకూరి కరుణాకర్ భవాని సెంటర్ వైపు వస్తున్న సమయంలో అతివేగంగా సింగరకొండ వైపు వెళ్తున్న కారు ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. స్థానికులు వెంటనే 108కి సమాచారం ఇవ్వడంతో ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఒంగోలు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

అనారోగ్యంతో ఉద్యోగి మృతి

ప్రజాశక్తి - అద్దంకి

స్థానిక ఎంపిడిఒ కార్యాలయం సబార్డినేట్‌గా పని చేస్తున్న ఓ ఏడుకొండలు అనారోగ్య కారణాలతో మృతి చెందారు. మండలంలోని సింగరకొండ పాలెం గ్రామానికి ఎంపిడిఒ బి వరూధిని వెళ్లి మృతునికి నివాళులర్పించారు. మట్టి ఖర్చుల నిమిత్తం రూ.25వేలు మృతుని భార్యకు అందజేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పరమేష్ పాల్గొన్నారు.

జూదరులు అరెస్టు

ప్రజాశక్తి - నగరం

మండలంలోని చలమాగ్రహారం నందు కోడిపందాలు నిర్వహిస్తున్నారని అందిన సమాచారం మేరకు దాడులు నిర్వహించారు. 14 మంది కోడి పందేలు ఆడుతున్న వ్యక్తులను, మూడు కోడిపుంజులు, 7 బైకులు, రూ.8760 నగదు స్వాధీనం చేసుకున్నారు. కత్తులువారిపాలెం డొంక నందు రైడ్ చేయగా నలుగురు వ్యక్తులు, ఒక కోడి పుంజు, ఒక బైకు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ బండ్ల భార్గవ్ తెలిపారు.

ఉపాధి పనులపై సమీక్ష

ప్రజాశక్తి - ఇంకొల్లు

స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామసభ నిర్వహించారు. ఉపాధి పనులపై సర్పంచి లక్ష్మీ ప్రసన్న ఆధ్వర్యంలో సమీక్ష చేశారు. ఎంపిడిఒ జి శ్రీనివాసరావు మాట్లాడారు. ఉపాధి హామీకి అవసరమైన పనులు ఎఫ్ఎలు గుర్తించాలని అన్నారు. చేసిన పనులపై ఆడిట్ నివేదిక ఉంటుందని తెలిపారు. పనులు పారదర్శకంగా చేయాలని అన్నారు. పంచాయతీ సెక్రెటరీ సుబ్బారెడ్డి, అడ్డగడ్డ వెంకటేశ్వరరావు, టిఎ, ఎఫ్ఎలు పాల్గొన్నారు.

జీఎస్టీ తగ్గింపుపై అవగాహన కల్పించాలి



జీఎస్టీ తగ్గింపుపై పర్చూరు సభలో అధికారులు

ప్రజాశక్తి - పర్చూరు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగ్గించిన జీఎస్టీపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఇన్చార్జి ఎంపిడిఒ పి వెంకటస్వామి తెలిపారు. స్థానిక పంచాయతీలో నిర్వహించిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. డిప్యూటీ ఎంపిడిఒ కోసనా సత్యనారాయణ, సర్పంచ్ మల్లా అంజమ్మ, పంచాయతీ కార్యదర్శి మస్తానరావు పాల్గొన్నారు.

ఇంకొల్లు : జీఎస్టీపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఎంపిడిఒ జి శ్రీనివాసరావు అన్నారు. దుకాణాల వద్ద వచ్చే కొనుగోలు దారులకు ఏ వస్తువులపై ఎంత తగ్గిందని అన్నారు.

పీసీపల్లి : కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గించడంతో రైతులకు ఊరట ఇస్తుందని పిఎసిఎస్ చైర్మన్ పరిమి ఈశ్వరయ్య అన్నారు. జిఎస్టి తగ్గుతలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎఒ ఎన్ రంగకృష్ణ, ఎంపిడిఓ జివి కృష్ణారావు, పిఎసిఎస్ డైరెక్టర్ ఉండేల పిచ్చిరెడ్డి, ఎఈఓ షబానా, విఎఎలు సాయి ప్రియ, శ్రావణి, తెలుగు యువత నాయకులు వై నాగేంద్ర బాబు, సత్యంరెడ్డి పాల్గొన్నారు.

సిఎస్పురం రూరల్ : జీఎస్టీ తగ్గించడం ద్వారా ఎన్‌డిఎ ప్రభుత్వం పేద మధ్య తరగతి వర్గాల వారికి మేలు చేకూర్చిన ట్లు ఎంపిడిఒ వి ప్రతాపరెడ్డి, జీఎస్టీ డిప్యూటీ ఎసి బాజిరెడ్డి అన్నారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో అవగాహన కల్పించారు. అనంతరం ర్యాలీ నిర్వహిం చారు. డిప్యూటీ ఎంపిడిఒ వెంకట రమణయ్య, ఎపిఒ శ్రీనివాస నాయక్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

హనుమంతునిపాడు : వ్యవసాయ రంగంపై జిఎస్‌టి తగ్గింపు రైతులకు మేలు చేస్తుందని ఎఒ రవికుమార్, ఎఇఒ గోపికృష్ణ అన్నారు. మండలంలో ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. ముప్పాళ్ళపాడు పిఎసిఎస్ చైర్మన్ కుందూరు నారాయణరెడ్డి, తిరుపతిరెడ్డి, ఎంపిటిసి ఉడుముల సుబ్బారెడ్డి, దొడ్డిచింతల సర్పంచ్ సానికొమ్ము బ్రహ్మారెడ్డి, గాయం కృష్ణారెడ్డి, రెడ్డెం తిరుపతిరెడ్డి, కత్తి తిరుపాల్, తాతిరెడ్డి వీరనారాయణరెడ్డి, మురహరి నరసయ్య పాల్గొన్నారు.

రేపల్లె : చేనేత, జౌళి రంగానికి జిఎస్‌టి తగ్గించడం ఊరట ఇచ్చిందని దుర్గా మల్లేశ్వర స్వామి దేవాలయ బోర్డు సభ్యులు జివి నాగేశ్వరరావు అన్నారు. ఇసుకపల్లి చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో చేనేతలు ర్యాలీ నిర్వహించారు. అనగాని శివప్రసాద్, కౌతరపు శోభన్ బాబు, కౌతరపు వెంకట నాంచారరావు, అధికారులు ప్రశాంత్, అంజనా దేవి, స్వతంత్రతేజ్(బాబీ), వీర శంకర్ పాల్గొన్నారు.

మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్‌జడ్జి గారి కోర్టులో

O.P.No. 230 / 2023

రుద్రబోయిన పద్మ ప్రియదర్శిని - పిటిషనరు

Vs

రుద్రబోయిన సుబ్రమణ్యం - రెస్పాండెంట్

టు,
రుద్రబోయిన సుబ్రమణ్యం,
తండ్రి వెంకట సుబ్బయ్య,
కేరాఫ్ గంటా నాగరత్నమ్మ, నియర్ రామాలయం, ముత్తరాసుపాలెం, టంగుటూరు గ్రామం మరియు మండలం, ప్రకాశం జిల్లా.

అయ్యా,

పై నెంబరు గల పిటిషన్‌లో పిటిషనరు మీకు కోర్టు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను ఎన్నో పర్యాయములు నోటీసులు పంపినను మీరు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున, సదరు శ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు వారు మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా ఈ నోటీసు పంపవలసినదిగా ఆర్డరు చేస్తూ పై పిటిషన్ **తే13-10-2025దినకు** వాయిదా వేసినారు. ఆ తేదిన మీరు **ఉదయం గం॥ 10.30 నిముషములకు** పైకోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేదా మీ ప్లీడరు గారి ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమునందు పై కేసును తీర్మానించబడునని ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

వాయిదా తేది: **13-10-2025**
కందుకూరు

కోర్టువారి ఆదేశానుసారంగా

షేక్.షంషుద్దీన్
న్యాయవాది, కందుకూరు.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE: KANDUKURU
O.S.NO. 18 /2023

Smt **Thanigundala** alias
Tadigundala, Papijenni Aruna - Plaintiff

Vs

1) **The District Collector,**
Collectors Office, Ongole City,
Prakasam District.
and others. - Defendants

Notice

To,
D8) **Madala Nagaraju,** S/o Late **Narasaiah,**
resident of Kankanampadu Village & Post,
Prakasam District.
D16) **U. Muneiah,** S/o **Subbaramaiah,**
resident of G.No.5-61, Venkateswara Nagar, Kurnool Road, Ongole City, Prakasam District.

పై నెంబరున వాది పై తెలిపిన కోర్టులో మీపై declaration declaration of title, cancellation of Registred sale deeds, recovery of possession and permanent injunction not to alienate the plaint schedule properties item No.s I to III పై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే10-10-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

జి.జయచంద్ర రాజు, B.Com., B.L.,
కె.షఫి, B.A., B.L.,
వాది తరపు అడ్వకేట్స్, నెల్లూరు.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE: KANDUKURU
I.A.No. 736 /2023
O.S.NO. 18 /2023

Smt **Thanigundala** alias
Tadigundala, Papijenni Aruna
- Petitioner / Plaintiff

Vs

1) **The District Collector,**
Collectors Office, Ongole City,
Prakasam District.
and others. - Respondents / Defendants

Notice

To,
R8) **Madala Nagaraju,** S/o Late **Narasaiah,**
resident of Kankanampadu Village & Post,
Prakasam District.
R16) **U. Muneiah,** S/o **Subbaramaiah,**
resident of G.No.5-61, Venkateswara Nagar, Kurnool Road, Ongole City, Prakasam District.

పై నెంబరున పిటిషనరు / వాది ఒరిజినల్ Rectification will dated 07.03.2023 అను డాక్యుమెంటును తీసుకోమని కోరుతూ పై తెలిపిన కోర్టులో అండర్ ఆర్డర్ 7 రూల్ 14 ఆఫ్ సి.పి.సి. ప్రకారం మీపై పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే10-10-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

జి.జయచంద్ర రాజు, B.Com., B.L.,
కె.షఫి, B.A., B.L.,
పిటిషనరు / వాది తరపు అడ్వకేట్స్, నెల్లూరు.

IN THE COURT OF THE A.P. CO-OPERATIVE TRIBUNAL AT VIJAYAWADA
O.P. NO. 93/2025

Between :
The Kakateeya Mutually Aided Thrift and Credit Co-Operative Society Limited, Regd No. AMC/GNT/DCO/2001/532, Rep. by its Authorised Person, Kothapet, Tenali, Guntur District ..... Petitioner

AND

Mohammad Najear Ahamad, S/o Mohammad Tajuddin, D.No. 14-5-4A, Saddam Street, Islampet, Bapatla, Guntur District - 522101 .... Respondent

పై నెంబరు గల ఓ.పి.లో పిటీషనరు అయినటువంటి సొసైటీ వారు రెస్పాండెంటు అయినటు వంటి మీపై రావలసిన బాకీ నిమిత్తం సదరు పై కోర్టులో ఓ.పి. వేసివున్నారు. సదరు శ్రీ కోర్టువారు ఎన్ని సమన్లు పంపిననూ అందుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు పేపరు పబ్లికేషన్‌కు ఉత్తర్వులు జారీ చేసివున్నారు. కావున మీరు ది. 17-10-2025వ తేదీన ఉదయం 10-30 గం.లకు శ్రీ కోర్టువారు ఎదుట స్వయంగా గానీ, లేదా ప్లీడరుగారి ద్వారా గానీ హాజరై ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకొనగలరు. లేనిచో పై నెంబరు గల పిటీషన్‌ను మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయటమైనది.

వాయిదా : 17-10-2025

M. Parameswara Rao, B.Com., LL.B.,
Advocate,
D.No. 31-15-11, Katurivari Street,
Machavaram Down, Vijayawada-520 004.
Cell : 9390606066

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE: KANDUKURU
I.A.No. 692 /2023
O.S.NO. 18 /2023

Smt **Thanigundala** alias
Tadigundala, Papijenni Aruna
- Petitioner / Plaintiff

Vs

1) **Revalla Annapurna**
and 4 others - Respondents / Defendants
12, 13, 16, 17 & 24

Notice

To,
R3) **U. Muneiah,** S/o **Subbaramaiah,**
resident of G.No.5-61, Venkateswara Nagar, Kurnool Road, Ongole City, Prakasam District.

పై నెంబరున పిటిషనరు/వాది పిటిషన్ షెడ్యూలు అయిటం నెం.1,2,3 ఆస్తులపై రెస్పాండెంట్లు ఇతరులకు పరాధీనము చేయకుండా టెంపరరీ ఇంజక్షన్ ఉత్తర్వులు కోరుతూ పై తెలిపిన కోర్టులో మీపై పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే10-10-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

జి.జయచంద్ర రాజు, B.Com., B.L.,
కె.షఫి, B.A., B.L.,
పిటిషనరు / వాది తరపు అడ్వకేట్స్, నెల్లూరు.

రీ సర్వే టీంకు రైతులు సహకరించాలి

ప్రజాశక్తి - పర్చూరు

రైతుల భూములను రి సర్వే చేయడానికి టీములు ఏర్పాటు చేసినట్లు నూతలపాడు పిఎసిఎస్ అధ్యక్షుడు విన్నకోట సతీష్ తెలిపారు. గ్రామంలో రైతుల భూములు రీ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సర్వే టీంలో సభ్యులు రైతులకు అందుబాటులో ఉండేందుకు నూతలపాడు పంచాయతీ ప్రక్కన ఒక రూం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులు కూడా భూముల సర్వే నిర్వహించేటప్పుడు అందుబాటులో ఉండి తమ భూములు రీ సర్వే చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో విఆర్ఒలు పి ప్రేమ్ కుమార్, ఎం శిరీష, భాస్కరరావు, సర్వేయర్లు సుమతి, నవీన్, సుకన్య పాల్గొన్నారు.

అద్దంకి : మండలంలోని మణికేశ్వరంలో భూ రీసర్వే ప్రారంభించారు. కార్యక్రమంలో ఐటిడిపి అధ్యక్షుడు షేక్ కరిముల్లా, టిడిపి నాయకులు షేక్ బడావలి, విఆర్ఓ ధారవి పాల్గొన్నారు.


గేదెలను ఢీకొన్న ట్రావెల్ బస్సు

ప్రజాశక్తి - చీరాల

రేపల్లె నుండి బెంగళూరు వెళుతున్న కామాక్షి ట్రావెల్ బస్సు అక్కయ్యపాలెం సమీపంలో రోడ్డు దాటుతున్న గేదెలను ఢీ కొట్టింది. ఈ ఘటనలో రెండు గేదెలు రోడ్డుపై అక్కడకక్కడే మృతి చెందాయి. మరో గేదకు తీవ్ర గాయాలై చెట్లలో పడింది. ప్రమాదం జరిగిన సమయంలో రోడ్డుపై పడి ఉన్న గేదెలను కారంచేడులో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగి జయరాం తన ద్విచక్రవాహనంతో చీకటిలో ఢీకొట్టాడు. ఈ ఘటనలో అతని తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. గమనించిన స్థానికులు సంఘటన స్థలానికి చేరుకొని తీవ్రంగా గాయపడిన ద్విచక్ర వాహనదారుడిని ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. సమాచారం అందుకున్న రూరల్ సీఐ శేషగిరిరావు, వేటపాలెం ఎస్ఐ జనార్ధన్ ఘటన స్థలానికి చేరుకొని డ్రైవర్‌ను విచారించారు. అక్కయ్యపాలెం రైతుకు చెందిన గేదెలుగా గుర్తించారు. దసరా సెలవులు కావడంతో సెలవులు ముగించుకొని తిరిగి గమ్య స్థానాలకు వెళుతున్నారు. ప్రమాద సమయంలో ట్రావెల్ బస్సులో 30 మందికిపైగా ప్రయాణికులు ఉన్నారు. అయితే తృటిలో పెను ప్రమాదం తప్పడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రయాణికులు అందరినీ ప్రత్యేక వాహనాల్లో ఒంగోలుకు ఎస్ఐ జనార్ధన్ పర్యవేక్షణలో తరలించారు.

కొద్దిపాటి వర్షానికే మునిగిన రోడ్డు

ప్రజాశక్తి - పంగులూరు


సర్వీస్ రోడ్డులో నిలిచిన నీరు

మండలంలోని ముప్పవరం జాతీయ రహదారి ఫ్లైఓవర్ సర్వీస్ రోడ్డు ఇటీవల కాలంలో ముంపు గురవుతుంది. కొద్దిపాటి వర్షం కురిసిన రోడ్డు నిండా నీరు చేరి వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారుతుంది. ఈ రోడ్డులో పాఠశాలకు వెళ్లే చిన్నపిల్లలు నడిచి వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. ఈ రోడ్డులో నడిచి వెళ్ళటం ప్రమాదకరం. భారీ వాహనాలు ఈ రోడ్డు గుండా విపరీతంగా వెళుతూ ఉంటాయి. చిన్నపిల్లలు రోడ్డు దాటడం ఎంతో ప్రమాదకరంగా మారింది. అందువలన నేషనల్ హైవే అధికారులు సరైన చర్యలు తీసుకొని సర్వీసు రోడ్డు ముంపుకు గురి కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.


మాట్లాడుతున్న పిఎసిఎస్ ఛైర్మన్ పరిమి ఈశ్వరయ్య

సొసైటీ ద్వారా పంట రుణాలు

ప్రజాశక్తి - పీసీపల్లి

సొసైటీ ద్వారా సెటిల్ మెంట్ భూములు కలిగిన రైతులకు పంట రుణాలు అందజేయనున్నట్లు చైర్మన్ పరిమి ఈశ్వరయ్య తెలిపారు. డైరెక్టర్ ఉండేల పిచ్చిరెడ్డితో కలిపి రైతులతో పిఎసిఎస్ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ఈ సీజన్లో రెండెకరాల సెటిల్మెంట్ భూమి ఉన్నవారికి రూ.3లక్షల వరకు 60 పైసలు వడ్డీతో పంట రుణాలు అందజేస్తామని అన్నారు. దరఖాస్తు చేసుకున్న వారం రోజుల్లోనే రుణాలు ఇస్తామన్నారు. రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని అన్నారు. గతంలో రుణాలు తీసుకొని బకాయి పడ్డ రైతులు ప్రస్తుతం వాటికి వడ్డీ చెల్లించి సర్దుబాటు చేసుకోవచ్చన్నారు. గతంలో తీసుకున్న రుణం రూ.3లక్షల లోపు ఉన్న రైతులు ప్రస్తుతం వడ్డీ చెల్లించి రూ.3లక్షల వరకు రుణం పొందేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు.

ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టిన కారు

ప్రజాశక్తి - చీరాల

వాడరేవు జాతీయ రహదారిలో వాకావారిపాలెం వద్ద వాడరేవు గ్రామానికి చెందిన టి బాలాజీరెడ్డి ద్విచక్ర వాహనంపై వెళుతుండగా అదే మార్గంలో ప్రయాణిస్తున్న కారు ప్రమాదవశాత్తు బైకును ఢీ కొట్టింది. దీంతో ద్విచక్ర వాహన దారుడు రోడ్డు వెంట ఉన్న డివేడర్‌పై పడడంతో తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. 108లో చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు. పరిస్థితి విషమించడంతో గుంటూరు తరలించారు. ఔట్ పోస్టు పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

రోడ్డు ప్రమాదంలో భార్యా, భర్తలు మృతి

ప్రజాశక్తి - మేదరమెట్ల

పంగులూరు మండలం అలవలపాడుకు చెందిన కొత్తూరు వెంకట సుబ్బారావు (55), కొత్తూరు లక్ష్మి (50) భార్యా, భర్తలు ఇద్దరు మృతి చెందారు. మృతులు ఒంగోలులో ఉంటున్న తన కూతురు వద్దకు వెళ్లి తిరిగి వచ్చే క్రమంలో అలవలపాడు వెళ్లడానికి వెంకటాపురం వద్ద ద్విచక్ర వాహనంపై రోడ్డు క్రాస్ చేస్తూ ఉండగా అతివేగంతో వచ్చిన కారు ఢీ కొనడంతో ఇద్దరు అక్కడకక్కడే మృతి చెందారు. సంఘటన స్థలాన్ని మేదరమెట్ల ఎస్ఐ మహమ్మద్ రఫీ పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బాణాసంచా దుకాణాలపై పోలీసు దాడులు

ప్రజాశక్తి - రేపల్లె

అనుమతులు లేకుండా బాణాసంచా తయారు చేసినా, విక్రయించిన కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ మల్లికార్జునరావు హెచ్చరించారు. మండలంలోని పేటేరులో కంబాల ప్రభాకర్ అనే వ్యక్తి ఇంటి వద్ద దీపావళి మందు తయారు చేస్తున్నారన్న సమాచారంతో దాడులు నిర్వహించారు. దాడుల్లో ప్రభాకర్ తయారు చేస్తున్న మందులు, ముడి సరుకు స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు.

ఆటో డ్రైవర్ల సేవలో కూటమి

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

ఆటో డ్రైవర్ల ఖాతాలో దసరా కానుకగా రూ.15వేల నగదును రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 4న జమ చేయనుందని శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు కార్యాలయ ప్రతినిధులు తెలిపారు.

కావూరు పాఠశాలకు స్వచ్ఛ అవార్డు

ప్రజాశక్తి - చెరుకుపల్లి

మండలంలోని కావూరు ఉన్నత పాఠశాల రాష్ట్రస్థాయి స్వచ్ఛ పాఠశాల అవార్డుకు ఎంపికైనట్లు ఎంఇఒ పి లాజర్ తెలిపారు. పాఠశాల్లో పరిశుభ్రమైన స్వచ్ఛమైన వాతావరణం నెలకొల్పడం ద్వారా స్వచ్ఛ అవార్డుకు ఎంపికైందని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం సిహెచ్ వనజాక్షి, ఎస్ఎంసి చైర్మన్ అభినందించారు.

జిఎస్‌టి తగ్గింపుతో ప్రజలకు మేలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

వ్యవసాయం, అనుబంధాల రంగాల రైతులు ఉపయోగించే యంత్రాలపై జిఎస్‌టి 12 నుంచి 5 శాతం తగ్గింపుతో వారి జీవన ప్రమాణాలు మెరుగుపడుతాయని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సూపర్ జిఎస్‌టి- సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ శాఖ, అనుబంధ శాఖల ఆధ్వర్యంలో ఒంగోలు డిఆర్‌ఆర్ మున్సిపల్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన ట్రాక్టర్ల ర్యాలీని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో కలెక్టర్ పి.రాజాబాబు, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు, నగర మేయర్ గంగాడ సుజాత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఒంగోలు ఎంపి మాట్లాడుతూ 2016లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో జిఎస్‌టిని అమలులోకి తెచ్చారాన్నరు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని వ్యవసాయం, అనుబంధ రంగాలకు సంబంధించిన పరికరాలపై గతంలో 12- 18 శాతం వున్న పన్నును 5 శాతానికి తగ్గించారన్నారు. ఈ తగ్గింపు రైతులకు ఆదా అవుతుందని, అన్ని వర్గాల ప్రజలు పూర్తిగా అవగాహన చేసుకొని తగ్గింపు ఫలాలను పొందాలని తెలిపారు. కలెక్టర్ పి.రాజాబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న విప్లవాత్మకమైన మార్పు నాంది పలుకుతూ రెండు స్లాబులకే పరిమితం చేయడంతో అన్ని వర్గాల ప్రజలు వినియోగించే వస్తువుల ధరలు గణనీయంగా తగ్గాయన్నారు. వీటిపై ప్రజల్లో అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో గత నెల 22 నుండి నెల రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

రైతులకు మేలు చేసే కార్యక్రమాలు : ఎమ్మెల్యే

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు మేలు చేసే కార్యక్రమాలు చేస్తున్నాయని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు తెలిపారు. జిఎస్‌టి 2.0లో రైతులకు పెద్దఎత్తున లబ్ధి చేకూరేలా పన్నుల స్లాబులను తగ్గించారన్నారు. సాగులో రైతులకు అవసరమైన పరికరాలు, డ్రిప్, స్ప్రింక్లర్లు, ట్రాక్టర్లు, వాటి విడిభాగాలు, డ్రోన్లు, యాంత్రీకరణకు సంబంధించిన వరికోత యంత్రాలు, యంత్ర పరికరాలలో జిఎస్‌టి తగ్గింపు లబ్ధి ఎక్కువగా ఉంటుందన్నారు. నగర మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ రైతు బాగుంటే ప్రజలు బాగుంటారని, జిఎస్‌టిలో స్లాబులు తగ్గింపు కారణంగా రైతులు వినియోగించే అన్నిరకాల వస్తువుల ధరలు గణనీయంగా తగ్గాయన్నారు. ఈ సందర్భంగా సూపర్ జిఎస్‌టి - సూపర్ సేవింగ్స్‌పై ముద్రించిన వాల్ పోస్టర్స్‌ను ఆవిష్కరించారు.అనంతరం ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను తిలకించారు. కార్యక్రమంలో టిడిపి దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, జిల్లా వ్యవసాయ అధికారి డాక్టర్ ఎస్.శ్రీనివాసరావు, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి వెంకటేశ్వర రావు, మత్స్యశాఖ జేడి శ్రీనివాస రావు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి గోపిచంద్, ఏపీ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు పిడి శ్రీనివాస రావు, ఆగ్రో అధికారులు, రైతులు పాల్గొన్నారు.

స్వచ్ఛాంధ్ర అవార్డులపై కలెక్టర్ సమావేశం

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా



మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

స్వచ్ఛతాహి మిషన్‌లో భాగంగా బాపట్ల జిల్లాకు రాష్ట్ర స్థాయిలో అవార్డు వచ్చినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు. జిల్లా కలెక్టరేట్‌లోని పిజిఆర్‌ఎస్ హాలులో ప్రభుత్వం ప్రకటించిన స్వచ్ఛత అవార్డులపై మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో వివిధ కేటగిరీల్లో 49 అవార్డులు వచ్చాయన్నారు. బాపట్ల జిల్లా కావూరు గ్రామంలోని ఉన్నత పాఠశాలకు రాష్ట్రస్థాయిలో అవార్డు వచ్చిందని, 6వ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ అవార్డును అందజేస్తారన్నారు. మిగిలిన అవార్డులు జిల్లాస్థాయిలో అందజేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్ రావు, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు సమాజానికి మార్గదర్శకులుగా నిలవాలి

జిల్లా కలెక్టర్ వి.వినోద్ కుమార్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

సమాజానికి మార్గ దర్శకులుగా ఉపాధ్యాయులు ఉండాలని జిల్లా కలెక్టర్ వి.వినోద్ కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక బాపట్ల ఫార్మసీ కాలేజీలో డీఎస్సీ 2025లో ఎంపికైన ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే రెండు తరాల పిల్లలను మంచి పౌరులుగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు సూచించారు. తాను చిన్నప్పుడు చదువుకున్న ఉపాధ్యాయులను ఇప్పటికీ నేను మర్చిపోలేదని గుర్తు చేశారు. బాపట్ల జిల్లాకు డీఎస్సీలో 485 మంది ఉపాధ్యాయులు ఎంపిక కాబడ్డారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం, సర్వ శిక్ష అభియాన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

6 నుంచి ఆధార్ క్యాంపులు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

జాతీయ తపాలా వారోత్సవాల సందర్భంగా 6 నుంచి 10 వరకు ప్రకాశం డివిజన్‌లో ఆధార్ నమోదు, అప్‌డేట్ సేవలను విస్తృతంగా అందించేందుకు ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేస్తున్నట్లు సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్ మహ్మద్ జాఫర్ సాధిక్ శుక్రవారం తెలిపారు. 8 నుంచి 14 వరకు టంగుటూరు, మద్దిపాడు, పర్చూరు తపాలా కార్యాలయ పరిధిలోని పాఠశాలలు, నివాస కాలనీల్లో ఈ క్యాంపులు జరుగనున్నాయన్నారు. 7 నుంచి 15 సంవత్సరాల పిల్లలకు బయోమెట్రిక్ అప్డేట్ తప్పనిసరి అని, ఈ నెల 30 వరకు రుసుము మినహాయింపుతో ఈ సేవ ఉచితంగా లభిస్తుందన్నారు.



శిద్దా సుధీర్ కుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న యజమానులు

మూడోరోజూ గ్రానైట్ ఫ్యాక్టరీలు బంద్

స్వగ్రామాలకు తరలుతున్న కార్మికులు

ప్రజాశక్తి-చీమకుర్తి

రాష్ట్ర ప్రభుత్వం గ్రానైట్ సీనరేజీ పెంపు, వసూలు ప్రైవేటు సంస్థకు అప్పగించడాన్ని నిరసిస్తూ గ్రానైట్ ఫ్యాక్టరీ యజమానులు గత మూడు రోజులుగా ఫ్యాక్టరీల బంద్ చేశారు. కార్మికులు పనులు లేక ఫ్యాక్టరీలలో పడిగాపులు కాస్తున్నారు. జీతాలకు కుదిరిన కార్మికులు పనులు లేక సొంత గ్రామాలకు వెళ్లే ప్రయత్నాల్లో ఉన్నారు. సమస్య పరిష్కారం దిశగా అటు ప్రభుత్వం గానీ ఇటు ప్రైవేట్ సంస్థ గాని ముందుకు రాలేదు. ఫ్యాక్టరీ యజమానుల సంఘాల నాయకులు శుక్రవారం జిల్లా కలెక్టర్‌ను కలవాలని ప్రయత్నించగా, ఆయన అందుబాటులో లేకపోవడంతో వెనుతిరిగారు. గ్రానైట్ క్వారీ ఓనర్స్ సంఘం అధ్యక్షుడు శిద్దా సుధీర్ కుమార్‌ను కలిసి సమస్యను వివరించారు. శిద్దా సుధీర్ కుమార్ స్పందిస్తూ సమస్య పరిష్కారానికి సహకరిస్తామని పేర్కొన్నారు.

ప్రజల రక్షణ పోలీసుల బాధ్యత : ఎస్‌పి

దసరా సందర్భంగా ఎస్పీ ఉమామహేశ్వర్ ఆయుధపూజ

ప్రజాశక్తి- బాపట్ల జిల్లా



ఆయుధపూజ నిర్వహిస్తున్న ఎస్పీ ఉమామహేశ్వర్

విజయదశమి పర్వదినం సందర్భంగా జిల్లా ఎఆర్ కార్యాలయంలో నిర్వహించిన ఆయుధ పూజ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోలీస్ శాఖ ఆనవాయితీగా ప్రతి ఏడాది నిర్వహించే ఆయుధ పూజను ఎస్పీ సంప్రదాయ దుస్తులు ధరించి, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా బెల్ అఫ్ ఆర్మ్‌లోని ఆయుధాలు, బీడీ టీమ్ పరికరాలు, ఇతర ఆయుధాలతో పాటు మోటారు ట్రాన్స్‌పోర్ట్ విభాగానికి చెందిన వివిధ వాహనాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎటువంటి ఆటంకాలు లేకుండా విధులు నిర్వహించాలంటూ ప్రార్థిస్తూ పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శక్తికి ప్రతీకగా నిలిచే దుర్గామాత సమక్షంలో, జీవనానికి అవసరమైన వ్యవసాయ పనిముట్లు, వస్తువులు, ఆయుధాలను దైవంగా భావిస్తూ పూజించడం అనేది సంప్రదాయంగా వస్తోందన్నారు. పోలీస్ సిబ్బంది దుష్ట శిక్షణ - శిష్ట రక్షణకు కట్టుబడి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ పి.విజయ సారధి, సిసిఎస్ డీఎస్పీ పి.జగదీష్ నాయక్, ఎస్బి-2 ఇన్‌స్పెక్టర్ ఎం.రాంబాబు , బాపట్ల పట్టణ సీఐ ఆర్.రాంబాబు, ఆర్ఐలు షేక్ మౌలుద్దీన్, టి.శ్రీకాంత్, సీసీ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పర్యాటకం అభివృద్ధికి చర్యలు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాకు వచ్చే పర్యాటకులు అద్భుతమైన అనుభూతి పొందేలా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ వి.వినోద్ కుమార్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ ప్రాంగణంలో క్యారవాన్ బస్సును పరిశీలించారు. పర్యాటక అభివృద్ధి దిశగా క్యారవాన్ టూరిజం రాబోయే రోజుల్లో నూతన వరవడిని చూపుతుందని ఆయన అన్నారు. జిల్లాలో క్యారవాన్ టూరిజం అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. క్యారవాన్ బస్ సౌకర్యాలను జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఈ క్యారవాన్ వాహనాన్ని సూర్యలంక బీచ్‌లో పర్యాటకుల సందర్శనకోసం శని, ఆదివారాలలో ఉంచుతామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా టూరిజం అధికారి నాగిరెడ్డి, టూరిజం శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో యూరియా కొరత లేదు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలో యూరియా కొరత లేదని ఇంకా 210 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని అవసరమైన రైతులు వచ్చి యూరియా తీసుకొనివెళ్ళవచ్చునని జిల్లా జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం బాపట్ల జిల్లాలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆర్‌ఎస్‌కెలు, పిఏసిఎస్ కేంద్రాలు ద్వారా 342 మెట్రిక్ టన్నుల యూరియాను 3,753 మంది రైతులకు పంపిణీ చేసినట్లు తెలిపారు.

రుణాల పంపిణీలో అవినీతిపై విచారణ జరిపించాలి

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ప్రకాశం జిల్లా గొర్రెలు, మేకల పెంపకందారుల సహకార యూనియన్ ద్వారా ఎన్సీడీసీ రుణాల పంపిణీలో చోటుచేసుకున్న అవినీతిపై విచారణ జరిపించాలని ఏపీ గొర్రెలు మేకల పెంపకందారుల సంఘం ప్రకాశం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం జిల్లా పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ఎన్.వెంకటేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2014 నుంచి 2021 వరకు మూడు దఫాలుగా సుమారు రూ.20 కోట్లు ఎన్సీడీసీ రుణాలు జిల్లా యూనియన్ ద్వారా సుమారు వెయ్యి మందికి పంపిణీ చేసినట్లు వెల్లడించారు. యూనియన్‌కు రావలసిన బకాయిలు సంబంధితుల నుంచి రికవరీ చేసి అప్పుల బారినుంచి బయటపడేలా చేయాలని కోరింది. ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర కార్యదర్శి పూసపాటి వెంకటరావు, జిల్లా కార్యదర్శి తోట తిరుపతిరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్రి ఆంజనేయులు, చిట్టిబోయిన చిరంజీవి తదితరులు ఉన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

ప్రజాశక్తి-చీమకుర్తి



ఉద్యోగులను సత్కరిస్తున్న లయన్స్ క్లబ్ నాయకులు

చీమకుర్తి లయన్స్ క్లబ్, గెలాక్సీ లైన్స్ క్లబ్, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీ జయంతి పురస్కరించుకొని విస్తృత సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా స్థానిక జవహర్ నర్సింగ్ హోమ్ సెంటర్ నుంచి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చలువాది పార్థసారథి ఆధ్వర్యంలో చిరు ఉద్యోగులకు దుస్తులు అందజేసి సత్కరించారు. వాసవి యూత్ ఆధ్వర్యంలో యువకులు రక్తదానం నిర్వహించారు. రామతీర్థం గోశాలకు రూ.10 వేలు అందజేశారు. 15 మంది భవన నిర్మాణ కార్మికులకు చీరలు అందజేశారు. ఒక పేద విద్యార్థికి కళాశాల ఫీజు కింద రూ.12 వేలు అందజేశారు. ఇద్దరు మహిళలకు కుట్టు మిషన్లు అందజేశారు. ఆర్టీసీ బస్టాండ్ బ్రిడ్జి మరమ్మతులకు రూ.20 వేలు అందజేశారు. క్యాన్సర్ బాధ్యత దంపతులకు నెలనెలా ఇచ్చే రూ.3 వేలు అందజేశారు. ఆర్టీసీ బస్టాండ్ క్లీనింగ్ గ్రాంటు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల జూనియర్ కళాశాలలకు వాచ్మెన్ గ్రాంట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ బి.జవహర్, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ చలువాది బదరీ నారాయణ, చలువాది రమేష్, గెలాక్సీ లైన్స్ క్లబ్ అధ్యక్షుడు కొండవీటి ఏడుకొండలు, బొడ్డు ఆంజనేయులు, ఆలపాటి నరసింహారావు, జెవివి నాయకులు నల్లూరి వెంకటేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్మన్, చైర్మన్ కె.రాఘవరావు, కందిమల్ల గంగాధరరావు, నూనె శివ, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.